




## గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

అనధికారికంగా విధులకు గైర్హాజరైన సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగింపు

2వ పేజీలో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 16, జనవరి 2025 16 పేజీలు


# మాఫీ నిధులు.. మర్చిపోవాల్సిందేనా?

## 45 రోజులు గడుస్తున్నా అడ్రస్ లేని మాఫీనిధులు





జాబితాలు వెల్లడించి జారుకున్న అధికారులు

కర్షకులు కదిలిస్తే కన్నీళ్లే

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** నాలుగో విడత రుణమాఫీ లబ్ధిదారుల జాబితాలను విడుదల చేసి 45 రోజులు గడిచిపోతున్నాయి .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి పచ్చ జెండా ఊపిన క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల అలసత్వంతో అర్హులైన రైతులందరికీ చేరకపోతుం డడంతో వ్యవసాయ రైతు కుటుంబాలు ఊసరుమం టున్నాయి. వాస్తవంగా గత మూడు విడతలుగా ప్రభుత్వం మాఫీ చేసిన జాబితాలో అర్హులైన ఉండి బ్యాంకులుఅధికారులు చేసిన తప్పిదాలతో చోటు దక్కకపోవడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలలో చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ప్రతి సోమ వారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో సైతం అనేక మంది రైతులు 50 వేల రూపాయల లోపు పంట రుణా లు తీసుకున్న ఇప్పటివరకు తమకు ప్రయోజనం చేకూర లేదంటూ అనేకమంది రైతులు జిల్లా అధికా రులకు మొరపెట్టు కున్న ప్రయోజనం లేకుండా పోయిందని పలు రైతు కుటుంబా లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నా...

యాదాద్రి జిల్లాలో నాలుగో విడత 11,691 మంది రైతులకు రూ.111.65 కోట్లు, నల్లగొండ జిల్లాలో 21,495 మంది రైతులకు రూ.236.85 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 15,010 మంది రైతులకు రూ.159.97 కోట్ల చొప్పున ఉమ్మడి జిల్లాలో మొత్తం 48,196 మంది రైతులకు రూ.508.47కోట్ల రుణం మాఫీ కావాల్సి ఉంది. ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 30 తారీఖున స్పష్టమైన ప్రకటన బహిరంగ సభలో ప్రకటించారు. అందుకు సంబంధించిన అర్హులైన రైతుల జాబితాలను సైతం ఆయా జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం విడుదల చేసిన నేటికీ 45 రోజులు గడిచిపోతున్న ఏ ఒక్క రైతు ఖాతాలో మాఫీ నిధులను జమ చేయలేకపోతుండడం పట్ల సర్వత్ర విమర్శలువెలువెత్తుతున్నాయి. గత మూడు విడతల్లో యాదాద్రి జిల్లాలో 68,584 మంది రైతులకు సుమారుగా రూ.553.82కోట్లు, సూర్యాపేట జిల్లాలో 1,12,259 మంది రైతులకు





# ర్యాంకు ప్రకారం ఇళ్ల కేటాయింపు

అర్హులకు ఇచ్చేందుకు నిర్ణయం

పేదరికాన్ని బట్టి ర్యాంకుల కేటాయింపు

పూర్తయిన విచారణ ప్రక్రియ

ఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు

యాప్ ద్వారా రూపొందించనున్న జాబితా

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆరుగ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకం అమలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో మరో నాలుగు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వము రంగం సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తయింది. గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల నుండి వ్యతిరేకత, విమర్శలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయమై స్పష్టత ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వము ప్రకటించింది. ఈ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులు కూడా స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు.

2 లో..



# గొంతు కోసేసిన మాయదారి.. చైనా మాంజా

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

బీబీనగర్ జనవరి 15, ప్రభాతవార్త:

**చైనా మాంజా ఎంత సులువుగా ఇతరుల పతంగులను తెంపి వేస్తుందో అంతే ఈజీగా మనుషుల మెడలు చేతులకు గాయాలు చేస్తాయి ఈ మాంజా కారణంగా మరణాలు సంభవించిన ఉదంతాలు ఎన్నో సంక్రాత్రి పండుగ అంటే గాలిపటాలు అని ఎంత సంబరపడి పోతారు వాటిని ఎగురవేయడానికి వినియోగించే మాంజ కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది.**

కొంతమంది ప్రాణాలు కోల్పో తుండగా మరికొందరు తీవ్ర గాయాల పాలవుతున్నారు. ప్రభుత్వం నిషేధించిన పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసిన కొందరిలో మార్పు రావడం లేదు. తాజాగా హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గల బీబీనగర్ కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై భువనగిరి నుండి బోడుప్పల్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చెందిన యువకుడికి చైనా మాంజ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కు చెందిన దాసరి రాము తన మిత్రుడు భాస్కర్ తో కలిసి బుధవారం భువనగిరికి సొంత పనుల నిమిత్తం వెళ్లి తిరిగి బోడుప్పల్ కు వెళ్తున్న సమయంలో



2 లో..

## ర్యాంకు ప్రకారం ఇళ్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు అనుగుణంగా విచారణ కూడా చేస్తున్నారు. గ్రామాల్లో ఎంతోమంది పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇస్తామని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదు. నిర్మించిన గృహాలు నేటికీ నిరుపయోగంగానే ఉన్నాయి. దీంతో పేదలు కొంతకాలంగా ప్రభుత్వ గృహాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ నిర్ణయించింది. అందులో భాగంగానే ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అధికారులు విచారణ చేశారు. వివరాలను యాప్ లో రూపొందించారు. విచారణ కూడా పూర్తయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో విచారణ చేసి వివరాలను యాప్లో రూపొందించి జాబితాలను సిద్ధం చేశారు. ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదట విడతగా 45 వేల ఇళ్లు అర్హులైన వారికి కేటాయించాల్సి ఉంటుంది. ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ర్యాంకుల ప్రకారము అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు కేటాయించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. గృహాల కేటాయింపు లో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. దరఖాస్తులను మాన్యువల్ గా కాకుండా మొబైల్ యాప్ ద్వారా సమగ్ర విచారణ జరిపి ప్రాథమిక జాబితాలను సిద్ధం చేశారు. యాప్ లో ఏడు రకాల ప్రశ్నలను నిక్షిప్తం చేశారు. దరఖాసుదారుల గృహాలకు వెళ్లి వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో పొందుపరిచారు. పేదలు ఎవరు, ఇందిరమ్మ గృహం అవసరమా తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని జాబితాలను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు విచారణ ప్రక్రియ ముగిసింది. ఏడు ప్రశ్నల ప్రకారం పేదరిక స్థాయి గుర్తిస్తారు. అందుకు అనుగుణంగా ర్యాంకులను కేటాయిస్తారు. ర్యాంపుల ఆధారంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభల్లో రూపొందించిన జాబితాలపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత లబ్ధిదారుల కు ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ నిర్ణయిస్తారు. గృహాలు తప్పనిసరి అనుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పలు కోణాల్లో అధికారులు విచారణ చేసి యాప్ లో పొందుపరిచిన అంశాల ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని యాప్ లో ర్యాంకులు కేటాయిస్తారు. రూపొందించిన ఏడు ప్రశ్నలు పేదరికం నిర్ధారించేందుకు దోహదపడుతుంది. దరఖాసుదారుడు కి గృహం ఉన్నప్పటికీ ఎలాంటి గృహం పెంకుటిల్ల, డాబా, ఆదాయము, వృత్తి తదితర వివరాలను ధ్రువీకరిస్తారు. ఆధార్ కార్డు ప్రకారం గతంలో గృహము పొందారా, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని సైతం తెలుసుకుంటారు. ఇంటి పన్ను ఆదాయ పన్ను వాహనాలు, బ్యాంకు రుణాలు పొందారా తదితర అంశాలను గుర్తిస్తారు. పట్టాదారు పాస్ పుస్తకం ఉంటే భూమి వివరాలను సైతం తెలుసుకుంటారు. 360 డిగ్రీల కోణంలో వివరాలు సేకరించే అవకాశం ఎక్కువగా ఉంది. అంతేకాకుండా ఉపాధి కూలీలు, సాధారణ కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, నిరుపేద వితంతువులు, దివ్యాంగులు, సంపాదన మార్గం లేని వారు, సఫాయి కర్మ చారి ల కు ర్యాంకులు కేటాయిస్తారు. వీరిలో ఎక్కువమంది నిరుపేదలు ఉంటారు కాబట్టి ఎక్కువ ర్యాంకులు పొందవచ్చు. గృహాలను కూడా మంజూరు చేస్తారు. గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాలను తయారుచేసి ఈనెల 21 నుంచి నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శిస్తారు. అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్పులు చేర్పులు చేసి గ్రామసభ ఆమోదం పొందుతారు. వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సైతం పంపుతారు. జాబితాలో పేర్కొన్న వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తారు. జాబితాలను అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపగా వారు పరిశీలించిన అనంతరం జిల్లా ఇన్చార్జిమంత్రికి జాబితాలను అందజేస్తారు. ఈనెల 26న ఇందిరమ్మ గృహాల పథకం అమలుకు ప్రభుత్వము శ్రీకారం చుట్టనుంది. గృహాల నిర్మాణం ప్రారంభం కాగానే ముందుగా లక్ష రూపాయలు విడుదల చేయనున్నారు. ఆ తర్వాత పనుల ప్రగతిని బట్టి మిగిలిన పైకం మంజూరు చేస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం పథకాలను అమలు చేసే విషయంలో వేగం పెంచుతుంది. బీసీలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. సబ్సిడీపై బీసీ కార్పొరేషన్ ద్వారా పథకాల అమలుకు ప్రణాళికలను అధికారులు తయారు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే నాటికి పథకాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే విమర్శలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వము ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతుంది. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. 23 మండలాలలో ఇందిరమ్మ గృహాల కోసం 3,09,062 దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయి. విచారణ పూర్తి గావించారు. దరఖాస్తులు పెద్ద మొత్తంలో రాగా నియోజకవర్గానికి 3500 గృహాలు మాత్రమే ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతగా సూర్యాపేట జిల్లాలో 14,000 మందికి మాత్రమే ఇందిరమ్మ గృహాలు వస్తాయి. మిగిలినవారు రెండో విడత గృహాల కోసం ఎదురు చూడక తప్పదు. కాగా కొత్తగా రేషన్ కార్డుల కోసం పది సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 3,24,158 రేషన్ కార్డులు ఉన్నాయి. సుమారు 30 వేల మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ప్రభుత్వము అందించనుంది. ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులకు రైతు భరోసా అందుతుంది. రైతు కూలీలకు ఏడాదికి 12,000 ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో ఎంతో మంది వ్యవసాయ కూలీలకు ప్రయోజనం కలగనుంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రభుత్వము అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంది.

## మాఫీ నిధులను మర్చిపోవాల్సిందేనా..?

(మొదటి పేజీ తరువాయి..)

సుమారుగా రూ.845.05 కోట్లు, నల్లగొండ జిల్లాలో 2,12,486 మంది రైతులకు సుమారుగా రూ.1,767.98 కోట్ల రుణమాఫీ జరిగింది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. ఇందులో భాగంగా నల్లగొండజిల్లాలో మొదటి విడతలో 1,05,197 మంది రైతులకు రూ.579.14కోట్లు, రెండో విడతలో 63,014 మంది రైతులకు రూ.632.92కోట్లు, మూడోవిడతలో 44,275మందికి రూ.555.92కోట్లు రుణమాఫీ జరిగింది. కాగా నాలుగో విడ తరుణమాఫీకి కింద యాదాద్రి జిల్లాలో 11,632 మంది రైతులకు సుమారుగా రూ. 111.69 కోట్ల రుణమాఫీ మాఫీ జరగనుందని అందుకు అర్హులైన రైతుల జాబితాలను జిల్లా అధికార యంత్రాంగం విడుదల చేసింది. ఇప్పటికే మూడు విడతలుగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీకి సంబంధించి జాబితాలో విడుదల చేసి 45 రోజులు గడుస్తున్న నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ ఒక్క రైతు ఖాతాలో నయా పైసా నాలుగో విడతకు సంబంధించిన నిధులు జమకు నోచుకోవడం లేదు. మూడు విడతలుగా యాదాద్రి జిల్లా వ్యాప్తంగా 69,292 మంది రైతులకు రూ.557 కోట్లరుణమాఫీ చేసింది. మొదటి విడతలో రూ.లక్ష వరకు రుణాల్లో 36,483మంది రైతులకు రూ. 199.46కోట్లు మాఫీ చేసింది. రెండో విడతలో రూ. లక్షన్నర లోపురుణాల్లో 19,789 మంది రైతులకు రూ.193.96కోట్లు, మూడో విడత రూ.2లక్షలవరకు 13,011మంది రైతులకు రూ.164.66కోట్లు రుణమాఫీ చేసింది. రూ.రెండులక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు మాఫీ ఎప్పుడు చేస్తారో స్పష్టత ఇవ్వడం లేదు . నాలుగో విడతతో రైతులందరికీ రుణమాఫీ అవుతుందా లేదాఅనే దానిపై స్పష్టత లేకపోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. గత మూడు విడతలుగా మాఫీ చేసిన జాబితాలో సన్న, చిన్న కారు రైతులకు చోటు దక్కని సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం బ్యాంకర్లు రైతు వారి కేవైసీ వివరాలను నమోదు చేసేటప్పుడు చేసిన తప్పిదాలే. కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలను పొందుపరచడంతో లక్ష లోపు పంట రుణాలు పొంది రుణమాఫీ జాబితాలో అర్హులైన ఉన్నప్పటికీ చివరకు మూడు విడతలుగా పంపిణీ చేసిన రుణమాఫీ నిధుల జాబితాలో అనేకమంది లబ్ధిదారుల వివరాలు నమోదు కాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్యాంక్ అధికారుల తప్పిదాలతో అర్హులై ఉండి రుణమాఫీ జాబితాలో గల్లంతైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ప్రత్యేక నివేదికలు తయారు చేయడంతో పాటు నాలుగో విడత మంజూరు చేసినా రుణమాఫీ నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమచేసి 2 లక్షల పైగా ఉన్న రుణాల మాఫీని ఎప్పుడు ,ఎలా మాఫీ చేస్తారో స్పష్టతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### అనధికారికంగా విధులకు గైహాజరైన సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగింపు

**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త జనవరి 15**

ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం , రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు .ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా



వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు. కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు. కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం , వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

## గొంతు కోసేసిన మాయదారి చైనా మాంజా



(మొదటి పేజీ తరువాయి..)

బీబీనగర్ మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ పై గాలిపటం కోసం కట్టిన చైనా మాంజా గొంతుకు తగలడంతో వెంటనే అప్రమత్తమైన రాము చెయ్యి అడ్డంపెట్టిన చెయ్యితోపాటు మెడ కూడా తెగినట్లు తెలిపారు. గాయాలై రక్తం కారుతున్న యువకుడిని దగ్గరలో గల ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# యువకుల మధ్య ఘర్షణ ఒకరు మృతి




*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 15*

ఇద్దరు యువకులు నాగూర్ పాషా వెంకటేశ్వర్లు మధ్య ఘర్షణ సమస్య పరిష్కారానికి ఇరువర్గాలను పిలిపించిన స్థానిక టిఆర్ఎస్ నాయకుడు( ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మాజీ వైస్ చైర్మన్). అంతలోనే మరోసారి ఇద్దరు యువకుల మధ్యన ఘర్షణ నాగురుపాషా అనే యువకుని బుధవారం రాత్రి వెంకటేశ్వర్లు అనే యువకుడు నాగూర్ భాషను కత్తితో పొడిచాడు.దాంతో నాగూర్ భాష పరిస్థితి విషమంగా మారడంతో నల్గొండ ఆసుపత్రికి తరలించారు.బుధవారం ఉదయం చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లేపల్లి శ్రీనివాసరాజు చెందిన ఇంటిలో స్థానిక బి.ఆర్.ఎస్ ( ప్రస్తుతం నాయకులు కౌన్సిలర్ మంద రఘువీర్ అలియాస్ బిన్నీ ఘర్షణలో పాల్గొన్న ఇరు వర్గాలను సెటిల్మెంట్కు పిలిపించాడు.ఈ క్రమంలోనే ఆ ఇంటిలో నుండి బయటకు వచ్చి ప్రధాన రహదారి మీద వెంకటేష్ నాగూర్ భాష ను కత్తితో పొడిచారని తెలిపారు.బొల్లేపల్లి శ్రీనివాస్ ఇంటిలో గత కొంతకాలంగా స్థానిక



నాయకులు అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లుగా ఆరోపణలు వస్తు న్నాయి. స్థానిక పోలీసులు గంజాయిని అదుపు చేయలేకపోవడం కారణంగానే తరచుగా ఇటువంటి ఘటనలు జరుగు తున్నాయి.గతంలో నూతన సంవత్సర వేడుకలలో కొందరు యువకులు గంజాయి,మద్యం సేవించి ఒకరినొకరు పొడుచుకున్న సంఘటనలు ఉన్నాయి. హిల్ కాలనీలో నాట్కో ఫ్యాక్టరీ ప్రధాన రహదారి వద్ద గంజాయి, మద్యం మత్తులో ఒక యువకుడు మరో యువకున్ని గొంతు కోసిన సంఘటనలు కూడా ఉన్నాయి. మద్యం గంజాయి మత్తులో యువత ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న స్థానిక పోలీసు యంత్రాంగం ఏం చేస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్ గా దొంగతనాలు

*కోదాడ, జనవరి 15, ప్రభాతవార్త:*

పట్టణంలో తాళాలు వేసిన ఇల్లే టార్గెట్ గా వరుస దొంగతనాలు జరుగుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి తాజాగా సోమవారం రాత్రి పట్టణంలోని ఆజాద్ నగర్ లో నివాసముంటున్న మోహన్ తన కుటుంబ సభ్యులతో హుజూర్నగర్ కు వెళ్లాడు ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోని బీరువాలో గల తులం బంగారం పది తులాల వెండి ఆభరణాలను చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. వీటి విలువ సుమారు 150000 ఉంటుందన్నారు మంగళవారం ఉదయం బాధితుడి సోదరుడు విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రాము తెలిపారు.

## పోలీస్ స్టేషన్ వద్ద మృతుని బంధువుల ఆందోళన

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి15*





నాగార్జునసాగర్ లో నిన్న రాత్రి ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ నేపథ్యంలో వెంకటేష్ కత్తితో నాగూర్ భాష పై దాడి చేయడంతో నాగూర్ భాషాని నల్గొండ ఏరియా హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ నాగుల్ భాష మరణించడంతో వారి కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం మృతుని బంధువులు ఆందోళనకు దిగారు,మృతుని పోస్టుమార్టం పూర్తయిన అనంతరం అంబులెన్స్ లో మృతదేహాన్ని తరలిస్తూ ఉండగా అంబులెన్స్ ను రోడ్డుపైన ఆపేసి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు, హత్యకు గురైన నాగూర్ భాష నెట్ బాల్ నేషనల్ ప్లేయర్ అని బంధువులు వెల్లడించారు,

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

*కొండమల్లేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త :*





సంక్రాంతి పండుగవేళ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో లారీ లారీ ఢీ కొట్టి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్ర సమయంలో సూరెపల్లి గ్రామం గుడిపల్లి మండలానికి చెందిన మారేపల్లి ప్రేమ్ కుమార్ ( 27 ) చిలకమర్రిలో గల విజయ వర్ధన్ కాటన్ మిల్లులో సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు.బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ సహాని (30) తో కలిసి తన ద్విచక్ర వాహనం పైన పనిమీద టీవీఎన్ రెడ్డి కాటన్ మిల్లు వద్దకు వెళ్లి అక్కడ పని ముగించుకొని తిరిగి అదే ద్విచక్ర వాహనంపై కొండమల్లేపల్లికి వస్తుండగా మార్గమధ్యలో హైదరాబాదు రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంకు దగ్గర గల మూలపు వద్దకు చేరుకున్న సమయంలో కొండమల్లేపల్లి వైపు నుండి అజాగ్రత్తగా అతివేగంగా వస్తున్న లారీ ఎంహెచ్ 40 సీఎం 2287 గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా నడిపి అదుపు చేయలేక మృతులు ఇద్దరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టగా ఇద్దరికీ తలలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర రక్త గాయాలై అక్కడిక్కడ మృతి చెందారు.మృతుడు ప్రేమ్ కుమార్ తండ్రి మారేపల్లి పిలుపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి ఒకరి మృతి

*మునగాల జనవరి 15 ప్రభాతవార్త*





ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి ఒకరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన అనంతుల వీరయ్య 56 వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ తీగలు గమనించక ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మృతునికి భార్య నలుగురు కుమార్తెలు ఉన్నారు.

## అమ్మానాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం..

**జిల్లా మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి.**

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి 14** నిరుపేద ప్రజలకు అమ్మానాన్న ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో భర్త భార్యలను కోల్పోయిన చిన్నారుల చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితోపాటు ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో స్థాపించి బంకా పురం గ్రామంలో నిరుపేదల వైద్య ఖర్చులు వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా513906/ పేద ప్రజల కోసం ఖర్చు చేశామని పారదర్శక త కోసం వివరాలు వెల్లడించామని తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల కోసం 129 మంది దాతల నుంచి 354594/ సేకరించామని తల్లిదండ్రులను కోల్పోయిన20 కుటుంబాల విద్యార్థుల కోసం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మైదానం, ఆట వస్తువులు మోలిక వసతులు కల్పన, లైబ్రరీ ఏర్పాటు ఈ సంవత్సరం చేయనున్నట్లు పేర్కొన్నారు. సహకరించిన ఎన్నారై లు, దాతలకు భర్తలు కోల్పోయిన తల్లులు కృతజ్ఞత లు తెలుపుతూ ఫౌండేషన్ సేవల ను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉన్నాం చిన్న వెంకటేశ్వర్లు, అతిధులు వీరమల్ల శ్రీనివాస్ పాంపాటి యాదగిరి, కుక్క డప్పు రమేష్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మురళీధర్ రావు, సెక్రటరీ రాజు వెంకటేశ్వరరావు, నరేష్, లింగయ్య, సుబ్బారావు వెంకట్ రెడ్డి, బండారు రామయ్య, బొంగురాల శ్రీనివాస్, సత్యనారాయణ, సైదయ్య, రాంబాబు వెంకన్న, కోటి, రవి, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు అమలుపై సర్వే అధికారులకు శిక్షణ



**నిడమనూరు ప్రభాతవార్త జనవరి 14** నిడమనూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి కె.వి కృష్ణవేణి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మమైన చేపట్టిన పథకాల అమలుపై సమావేశం ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. 1 రైతు భరోసా,2 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా3 రేషన్ కార్డులు 4 ఇందిరమ్మ ఇండ్ల గురించి రెవెన్యూ అధికారులతో, వ్యవసాయ విస్తరణ అధికారులతో పంచాయతీ సెక్రెటరీ ల తో సమావేశం ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈనెల తేదీ16.01.2025( గురువారం) నుండి19.01.2025( ఆదివారం ) వరకు రెవిన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సందర్శించి వ్యవ సాయయే తర భూములను గుర్తించడం జరుగుతుందని అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు అర్హులను గుర్తించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో వెంకటేశం ఏవో ముని కృష్ణయ్య రెవిన్యూ సిబ్బంది, గ్రామ సెక్రటరీలు వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 15:** హాలియాలో ని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వ హించారు. కళ్యాణంలో భాగంగా రుత్వికులు శ్రీరామా చార్య పర్యవేక్షణలో విశ్వ క్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వాచనం, రక్షా బంధనం మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా పీత వెంకటేశ్వం రాజు (మిల్లు రాజు ) సహకారం తో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణం లో పట్టణ, పరిసర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్య క్రమంలో స్థానాచార్యులు గోవర్ధన రాఘవా చార్యులు, ఈత వెంకటేశ్వరరాజు పద్మజ, కంచర్ల గురువారెడ్డి చంద్రకళ, మనది రవీందర్ శ్రీలత దంపతులు, భక్తాలయం భక్త బృందం , తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram Finance Limited Ghatkesar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Smt. Danturi Lavanya, W/o. D.Bhaskar, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e., All that the House bearing No.3-78, (Assessment/PTIN No. 1040300 284) Consisting of one Room and open place, admeasuring 80 Sq.yards or 66.88 Sq.mtrs, having its plinth area 100 Sq.feets with A.C.C. roof, Situated at Raigir Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, under Bhongir Municipality and Bounded as follows:-North : 25' Wide Road. South : House of Macha Balamma, East : House of Danthuri Rangaiah, West : 20' Wide Road. Towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from tha date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.Srinivas Rao**
**A.Supriya**
**Advocates**
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad -500 039
**Cell : 9948104019**

## అమరుల ఆశయాలు సాధించాలి



నడిగూడెం, జనవరి 15, ప్రభాతవార్త

మండలంలోని బృందావనపురం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొరట్ల వెంకటేశ్వర్లు ఆరో వర్ధంతి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా ఎగు చుక్క కామ్రేడ్ కోరట్ల వెంకటేశ్వర్లు అని అన్నారు.బృందావన పురం గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారన్నారు. గ్రామంలో పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశాడు. నడిగూడెం కొల్లు పాపయ్య చౌదరి స్కూలుకు చైర్మన్గా కూడా పని చేశాడని అన్నారు.నీతికి నిజాయితీకి నిలువుటద్దం అని ఆయన లేకపోవడం సిపిఎంకి తీరని లోటు అని అన్నారు. గ్రామంలో గాని మండలంలో గాని ఎక్కడ మీటింగ్ ఉన్న ఎర్రజెండా భుజాన వేసుకొని వెళ్లే వాడని అన్నారు. మండల కమిటీ పక్షాన వారికి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు ముక్కు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, కొరట్ల ప్రసాద్, మాధ సావిత్రమ్మ, కాసాని శ్రీరాములు,కోరుట్ల బ్రహ్మయ్య, కోరుట్ల సాయి, తుమ్మల అజయ్, బొడ్డు సిద్దు, మండవ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

మునగాల జనవరి 15 ప్రభాతవార్త



ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతుల ప్రధానాన్ని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు అందించారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ చిర్రా సైదులు జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించడంతో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ రంగవల్లును ప్రదర్శించారన్నారు. మహిళల్లో ప్రతిభను గుర్తించేందుకు ఈ ముగ్గుల పోటీలు ఉపయోగ పడతాయన్నారు. తెలంగాణ సాంస్క ృతికి సంప్రదాయాలకు ప్రతీకమైన పండుగలను గుర్తించడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పాల్గొన్నవారు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం అన్నారు.ఈ ముగ్గుల పోటీలలో 250 మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు. న్యాయనిర్ణేతలుగా మునగాల ఎంపిటిసి 1,2 కాసర్ల కల్పన ఉప్పుల రజీత హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, ఐ ఎన్ టి యు సి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, కాలె సామ్యుల్, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, సోమపంగు గోపి, శ్రీనివాస్ మళోత్ మహేష్, , స్వర్గీయ చిర్రా సైదులు కుటుంబ సభ్యులు హనుమంతు, నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నాయకుల అరెస్టు

నడిగూడెం, జనవరి 15, ప్రభాతవార్త



భారత రాష్ట్ర సమితి పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుకి నిరసనగా కరీంనగర్ వెళ్తుంటే మార్గ మధ్యలో నడిగూడెం బి ఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవ లంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను 6 గ్యారంటీల ఆమలును ప్రశ్నిస్తున్నందుకు తట్టుకోలేక హైదరాబాద్ లోహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయటాన్నినడిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ఉద్యమా లను ఆపలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులకు అక్రమ కేసులకు పాల్పడు తుందన్నారు. పూటకో అక్రమ కేసు పెట్టడం.. రోజుకో బిఆర్ఎస్ నేతలను అన్యాయంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ నాయకులను ఎంతమందిని అరెస్టులు చేసిన ప్రజల పక్షాన ఉండి సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కాసాని సతీష్. మండల ఉపాధ్యక్షులు దున్న రవి. మాజీ ఉప సర్పంచ్ ఎస్.కె మోలానా మండల మైనార్టీ నాయకులు జలీల్. మండల యూత్ నాయకులు మేకల వీరబాబు బడుగుల వెంకటేశం. పోలంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి

నడిగూడెం, జనవరి 15, ప్రభాతవార్త



నడిగూడెం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో నడిగూడెం, మునగాల మండలాల స్థాయి వాలీబాల్,షాట్ పుట్ పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెంలో ఎస్ఐ జి. అజయ్ కుమార్ మంగళవారం ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలో శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. పండుగను పురస్కరించుకొని క్రీడలు నిర్వహిస్తున్న ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన సభ్యులను, బహుమతి దాతలను ఈ సందర్భంగా అబినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్, పల్లపు శీను, వల్లెపు శీను, మేకల గంగరాజు, దున్న ప్రవీణ్, గుంజా తిరుమలేష్, మాధవరావు, మురళి, నిర్వాహకులు కిరణ్, సతీష్, నాగేశ్వరరావు ప్రకాష్, రమేష్, ఇంతియాజు, శ్రీను, నాగరాజు,ఉపేందర్, గోపి పాల్గొన్నారు.

## రైతు భరోసా పై సమగ్ర సర్వే చేయాలి

మునగాల జనవరి 15 ప్రభాతవార్త

రైతు భరోసా పై సమగ్ర సర్వే చెయ్యాలని తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు.తాసిల్దార్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈనెల 20 వరకు రైతు భరోసా పథకం పై రెవిన్యూ గ్రామాల్లో సమగ్రంగా సర్వే చేసేందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధం కావాలన్నారు. గణపవరం,కలకోవ, మాధవరం, రేపాల రెవెన్యూ గ్రామాల్లో సాగుకి యోగ్యం కానీ భూముల ను సర్వే చేసి గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. పొలంలేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సర్వే గురించి గ్రామ పంచాయతీ వారీగా రేపటినుండి 20వ తారీకు వరకు సర్వే బృందాలు పరిశీలన చేస్తారని ప్రజలు సహకరించాలని కోరారు. టీములవారీగా ఈ సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బి రాజు, మండల సర్వేయర్ సరిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు






## పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

కోదాడ, జనవరి 15, ప్రభాతవార్త:



పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు. బుధవారం పట్టణంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీ ఉల్లా తో కలిసి సంఘ సభ్యురాలు కుమార్తె వివాహం సంద ర్భంగా సంఘ నిధినుండి5000 రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా, సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, శూన్ని,సలీమా తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ

నడిగూడెం, జనవరి 15, ప్రభాతవార్త



నడిగూడెం మండల కేంద్రంలో జై భారత్ ఆధ్వర్యంలో జైహో! జైహో ! హిందూ ముస్లిం ఏక్ హో !జైహో,జైహో, సబ్ హిందుస్థానీ ఏక్ హో పుస్తక ఆవిష్కరణ బుధవారం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి చల్లా సతీష్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు నోసిన కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నూక పొంగు గురవయ్య , మహిమూద్, శ్రీరాముల వీరయ్య, మహబూబ్ అలీ ,దారా వెంకటరత్నం , షేక్ రఫీ,గురుస్వామి గోలి వెంకటస్వామి, దున్న రవి, ఏలుగూరి వెంకన్న, పీరయ్య, బడుగుల వెంకటేష్, నక్క చిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

నడిగూడెం,, జనవరి 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలు ఘనంగా భక్తుశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, షిరిడి సాయిబాబా మందిరాల్లో భక్తులు పూజల్లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులు బంధువుల మధ్య ఆనందోత్స వాలతో పండుగ జరుపుకున్నారు. కొత్త దుస్తులు ధరించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉత్తరాయణం ప్రారంభమైంది. అంతా మంచి జరగాలని భగవంతుని వేడుకున్నారు. హరిదాసులు ఇళ్ళ ముందు ప్రత్యక్షమయ్యారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పిల్లలు గాలిపటా లను ఎగురవేస్తూ ఆనంద ఉత్స వాలతో వేడుకలు జరుపుకున్నారు. ఆలయాల్లో పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## స్వామి వారి సన్నిధిలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

**నార్కట్పల్లి, జనవరి 15 ప్రభాతవార్త** మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులో నార్లగుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో అత్యతం భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పంచా మృతాభిషేకములు, పుష్క అలంకరణల అనంతరం భక్తులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను ఆచరింపజేశారు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యుల.కార్యక్రమాలు ఆద్యంతం భక్తి ప్రపత్తులతో కన్నులవిందుగా నిర్వహింపబడినవి.కార్యక్రమంలో మల్లెబోయిన రమేష్ రజిత, మల్లెబోయిన మత్స్యగిరి పుష్ప, వెంపల్ల అశోక్ , మైసోజు శ్రీనివాసాచారి భార్గవి, గుండు నర్స మ్మ పద్మ, లక్ష్మమ్మ, మాంద్ర కక్కిరేణి ఉత్తటూరు పిల్లిగూడెం గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

రామన్నపేట జనవరి 15 ప్రభాతవార్త

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని రామన్నపేట ఎస్సై పి.మల్లయ్య అన్నారు.రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో 4 సీసీ కెమెరాలు ట్రాక్టర్ యూనియన్ తరపున బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.మల్లయ్య మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు బహూకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం యూనియన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు మోటే మల్లయ్య, ఉపాధ్యక్షుడు గండికోట ఐలయ్య,కన్వీనర్ సంతోష్ రెడ్డి,సభ్యులు సత్తయ్య, యాదయ్య,లింగస్వామి , పరమేష్,కృష్ణ తదిరులు పాల్గొన్నారు





భువనగిరి వార్త

## సిమెంట్ పరిశ్రమను నెలకొల్పొద్దని స్థానిక ఎమ్మెల్యే వీరేశం కు వినతి

రామన్నపేట, జనవరి 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదాని గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెడుతున్న అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రామన్నపేట అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును నివాస గృహంలో కలిసి వినతి పత్రాన్ని అందించి పరిస్థితులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పర్యావరణాన్ని,ప్రజారోగ్యాన్ని, అభివృద్ధిని దెబ్బతీసే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న ప్రజలకు నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని ,సిమెంట్ పరిశ్రమ ఏర్పడకుండా నా వంతు బాధ్యతగా నేను నిర్వహిస్తానని స్పష్టం చేశారు. గత నాలుగు నెలలుగా రాజకీయాలకతీతంగా ముక్తకంఠంగా ప్రజలు ఆదాని సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తున్నారని వారి మనోభావాలకు అనుగుణంగా మద్దతుగా నిలుస్తానని ,ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకువెళ్తానని ఐక్యంగా పరిశ్రమను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు మేక అశోక్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లల పెంటయ్య,కోకన్వీనర్ ఎండీ రెహాన్,సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకులు ఎం డి ఫజిల్ బేగ్, బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండి నాజర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బొడ్డు సురేందర్,ఎర్ర శేఖర్,ఆముద లక్ష్మణ్,గోదాసు శివనారాయణ,కూనూరు కృష్ణ, గొరిగె సోములు,రాపోలు ప్రభాకర్, బోయపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడలో రాణిస్తున్న చెరుకు నితిన్

బీబీనగర్ జనవరి 15, ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన చెరుకు నితిన్ గౌడ్ క్రికెట్ క్రీడల్లో తనదైన శైలిలో ఆడుతూ అందరి మెప్పు పొందుతున్నారు. గ్రామంలో గత ఆరు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న విపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో ఆడుతూ అద్భుత మైన ఆటను ప్రదర్శించారు. నితిన్ గౌడ్ పింక్ ఫాదర్స్ తరపున ఓపెనర్ గా బరిలోకి దిగి 37 బంతుల్లో 106 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచి ఆ జట్టుకి విజయానందించాడు. విపిఎల్ టోర్నమెంట్లో మొట్టమొదటిసారిగా సెంచరీ నమోదు చేయడంతో గ్రామ క్రీడాకారులు కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేశారు. చెరుకు నితిన్ గౌడ్ తండ్రి చెరుకు మహేష్ గౌడ్ కూడా సీనియర్ క్రికెటర్ కావడంతో నితిన్ కూడా తండ్రి సూచనలతో తండ్రికి తగ్గ కొడుకు అనిపించుకున్నారు. క్రికెట్ క్రీడలో రాణిస్తున్న నితిన్ గౌడ్ ను ప్రభుత్వం గుర్తించి భవిష్యత్తులో మరింత శిక్షణ ఇచ్చి రాష్ట్ర జట్టులో స్థానం కల్పించాలని కోరారు.

## యువత మారకద్రవ్యాలకు బానిస కాకుండా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

రామన్నపేట, జనవరి 15 ప్రభాతవార్త

మట్టిలో మాణిక్యాలాంటి క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడా పోటీలు తోడ్పడతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ అన్నారు. మునిపంపుల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రికెట్,వాలీబాల్, ముగ్గులు, సంస్కృతిక క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ బహిరంగ సభకు బుధవారం విచ్చేసి మాట్లాడారు. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నోముల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ యువత శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వకుండా గంజాయి, మారకద్రవ్యాలకు బానిసలుగా మారి మానసికంగా వెనకడుగు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం కల్పించడం లేదని ప్రభుత్వ పాఠశాలలో కనీసం పీఈటీలను కేటాయించడం లేదని ఆరోపించారు. పాఠశాల స్థాయి నుండే క్రీడలపై పట్టు సాధించి ఉన్నతంగా ఎదగాలని, సమాజంలో వస్తున్న మార్పులను గమనించి గ్రామాల అభివృద్ధి కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలు, ఆడపిల్లలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,ఐద్వా,ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామంలో సుమారుగా 500 మంది మహిళలు పాల్గొన్నారు. మునిపంపుల మాజీ సర్పంచ్ దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం దేవిరెడ్డి సావిత్రమ్మ సహకారంతో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. క్రికెట్ ప్రథమ బహుమతి భగత్ సింగ్ యూత్ గెలుపొందగా 5016/ రూ.వాలీబాల్ ప్రథమ బహుమతి వీరన్న యువసేన గెలుపొందగా 5016/ రూపాయలు నగదు ప్రోత్సాహక అందించడం జరిగింది. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక సాహిత్య క్రీడా పోటీలు నిర్వహించగా సూరేపల్లి సాయమ్మమల్లయ్య జ్ఞాపకార్థం ముత్యాల సాయిలు రాములమ్మ (నీర్నెముల ) వారి సహకారంతో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నవతెలంగాణ జిల్లా స్టాఫర్ మేకల వరుణమ్మ,ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మేకల కృష్ణయ్య,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గంటెపాక ముత్యాలు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, మాజీ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, బూడిద బిక్షం, జోగుల శ్రీనివాస్,ఉప్రాతి నరసింహ, జంపాలఉమాపతి, పులిపలుపుల నాగార్జున,కుక్కదువు స్వామి,జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత,ఎద్ల ధనమ్మ,మేడి బాషయ్య,జోగుల సాయికుమార్,బత్తిని సందీప్,పోగుల ఉపేందర్, తుర్కపల్లి నరేష్, సిద్దగోని సాయివర్ధన్,కానుకుంట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్ జనవరి 15 ప్రభాతవార్త

:భువనగిరి మండలం ముస్తాలపల్లి గ్రామానికి చెందిన వడ్డే బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడంతో చందుపట్ల పిఎసిఎస్ సంఘం సభ్యుల డివిడెంట్ నిధి నుండి అధ్యక్షుడు మందడి లక్ష్మి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ గంధమల్ల వెంకటేశ్వర్లు, సీఈఓ నల్లమాస రాములు, సిబ్బంది బోడ సంజీవ, బద్దం నాగార్జున, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## క్రీడలకు తగిన బడ్జెట్ కేటాయించాలి

బీబీనగర్ జనవరి 15, ప్రభాతవార్త:



మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని, క్రీడలకు తగిన బడ్జెట్ కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జమిలాపేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై హింస దాడులు ఆగడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బందారు శ్రీరాములు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ కుమార్, ఎరుకల ఎల్లయ్య, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, బండ ఐలయ్య, భాగ్యమ్మ, చినాల బాలయ్య, బాలయ్య, బిక్షపతి, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## తాజ్ పూర్ లో ఘనంగా ముగ్గుల పోటీ

భువనగిరి రూరల్ జనవరి 15 ప్రభాతవార్త

:భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొంత నిధులతో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు . గ్రామస్థాయిలో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు 1వ, 2వ, 3వ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళలకి బహుమతిగా చీర అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గ్రామంలోని ప్రజలందరినీ ముగ్గుల పోటీ ద్వారా కలుసుకోవడం చాల ఆనందంగా ఉందని అన్నారు. మహిళలు గ్రామస్థాయిలో నిర్వహించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ తాజా, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ వార్డు మెంబర్లు పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్ మరియు వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాల్ రాజు, యస్. కే యాకూబ్, యస్. కే హైమద్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## యువతకు ఆత్మస్థైర్యాన్ని నింపడానికి క్రీడలు దోహదపడతాయి

**మర్రిగూడ,జనవరి15,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో భోగి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ,క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో బహు మతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ,యువత చెడుమార్గంలో నడవకుండా,మద్యం,మత్తుకు బానిస కాకుండా క్రీడలు మంచి ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.కులమత బేధాలు లేకుండా విద్యార్థులు,యువతీ యువకులు స్నేహభావంతో మెలిగేవిధంగా క్రీడలు దోహదపడతాయన్నారు.ప్రతి సంవత్సరం గ్రామంలో ఆనవాయితీగా క్రీడోత్సవాలు నిర్వహించి,ప్రతి సంవత్సరం ఇదేవిధంగా క్రీడోత్సవాల్లో పాల్గొనిజి0258 యువతను ఉత్తేజపరిచి గ్రామాభివృద్ధికి తోడ్పాటు



అందించి,మంచి మార్గంలో నడిపించేవిధంగా చేయాలని,సమాజం మార్పు కోసం కృషి చేయాలన్నారు.కబడ్డీ బహుమతుల కార్యక్రమంలో మహమ్మద్ యాసిన్,అయితగోని అశోక్ గౌడ్,గుల్లి నరసింహ,అయితగోని గణేష్ గౌడ్, ఆయతగోని యాదగిరి గౌడ్,అనంతల వెంకటేష్‌గౌడ్,ఎండి మౌలాలి, ఎండి ఉసేన్,పగిళ్ల లింగయ్య,కుమార్, మానుపాటి శ్రీశైలం,సాయి,మల్లయ్య,గిరి యాదయ్య, స్వామి,పదం శివశంకర్,గిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువ

**...నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పగిల్ల నగేష్**

**మునుగోడు,జనవరి15,ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో మంచి కథనాలు రాస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో వాస్తవాలను బయటపెడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతోపాటు ఇన్వెస్టిగేషన్ కథనాలతో అధికారుల దృష్టిని ఆకట్టుకుంటున్న " వార్త జాతీయ పత్రిక సుస్థిర స్థానం ఏర్పరుచుకుందని యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పగిళ్ళ నగేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో వార్త దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.వార్త పత్రిక పాఠకులకు,యాజమాన్యానికి ,విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ అటు



అధికారులకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉన్న ఏకైక పత్రిక వార్త పత్రికేనని ,ప్రజలు ఎదుర్కొంటున్న ,అక్కడ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను గురించి కథనాలను ప్రచురించడంలో వార్త పత్రిక ముందంజలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పగిళ్ల ముత్యాలు,చొల్లేటి ఉపేంద్రచారి,ఒగ్గు రమేష్,పగిళ్ల భిక్షం,జీడిమడ్ల శివరాజ్,పగిళ్ల శేఖర్,పగిళ్ల శ్రీకాంత్,అనంత రఘు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


**...కాంగ్రెస్ నాయకులు కొడాల అల్వాల్‌రెడ్డి**

**మర్రిగూడ,జనవరి15,ప్రభాతవార్త:** ఇటీవల మృతిచెందిన కొండూరు గ్రామానికి చెందిన ఆవుల యాదయ్య(48) కుటుంబాన్ని బుధవారం మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడాల అల్వాల్‌రెడ్డి పరామర్శించి ,10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబం,గ్రామస్తులు అల్వాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైదులు, నగేష్, శ్రీకాంత్, గణేష్, హరికృష్ణ, జగన్, శ్రీశైలం, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకులంలో చేరండి... ఉన్నత స్థాయికి ఎదగండి..

**మర్రిగూడ,జనవరి15,ప్రభాతవార్త:**



గురుకులంలో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలని గురుకుల పాఠశాలల కోఆర్డినేట్ మహేశ్వరం మారయ్య అన్నారు.బుధవారం మర్రిగూడలో కరపత్రాలను ఆవిష్కరించారు.వెనుకబాటుకు గురైన ఎస్సీ,ఎస్టీ,బీసీల విద్యార్థులు పురోగించాలంటే తల్లిదండ్రులు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించి తమ పిల్లల భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టేందుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెండే నరసింహారెడ్డి,నల్ల యాదయ్య, వెంకట బేడ బాలయ్య,మల్లేశం, షర్ఫుద్దీన్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**చింతపల్లి,జనవరి15,ప్రభాతవార్త:**




మండల పరిధిలోని ఉమంతాలపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన పెరుమాళ్ల ఉత్సవాలను తిలకించి వస్తుండగా, మాల మధ్యలో చింతపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి.వివరాల ప్రకారం చింతపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కందుల నాగయ్య,కందుల రమేష్,నల్ల రమేష్‌లు బైక్‌పై జాతరకు వెళ్లి వస్తుండగా,మార్గ మధ్యలో చింతపల్లి గ్రామ శివారులో కారు ఢీకొరడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వానికి తరలించారు.ఇట్టి వి షయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య వెల్లడించారు.

## ఈ నెల 19న ఉచిత కంటివైద్య శిభిరం

**మునుగోడు,జనవరి15,ప్రభాతవార్త:** కోమటిరెడ్డి తనుశీలమ్మ ఆధ్వర్యంలో ఈ నెల 19న శంకర్ కంటి ఆసుపత్రి,ఫీనిక్స్ ఫౌండషన్ సంయుక్తంగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంవద్ద నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిభిరాన్ని మునుగోడు నియోకవర్గంలోని మునుగోడు,చండూరు,గట్టుప్పల మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో రోగులు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకొని రావాలని కోరారు.

## ఘనంగా మేకల రమేష్ జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, జనవరి 15, ప్రభాతవార్త**



టీఆర్ఎస్ మండల నాయకులు మేకల రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత నార్కట్పల్లిలోని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంప్ కార్యాలయంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మేకల రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం కట్టంగూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మేకల రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి బొకేను అందజేసి కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్దన్ గౌడ్, పార్టీ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, పోగుల నరసింహ, పులిగిల్ల వెంకన్న, ఉట్కూర్ శంకర్, రెడ్డిపల్లి మనోహర్, పోగుల సాయికుమార్, పోగుల అంజయ్య, జిల్లా యాదయ్య, ఎరుకల మల్లేష్ గౌడ్, ఎరుకల నగేష్ గౌడ్, మేడి శివకుమార్, గండమల్ల పురుషోత్తం, పులిగిల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో సిఐ ఫస్ట్, ఎస్ఐ బెస్ట్ విజేతలుగా గెలుపు

**మర్రిగూడ,జనవరి15,ప్రభాతవార్త:** మండల స్థాయి క్రికెట్ పోటీల్లో నాంపల్లి సిఐ నవీన్ కుమార్,ఫస్ట్‌ప్రైజ్ కప్పు గెలుచుకోగా ,మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి బెస్ట్ విజేతలుగా నిలిచారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.బుధవారం ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను లింగం గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు శారీరకంగా, మానసికంగా ఆహ్లాదకరం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాంపల్లి సిఐ మర్రిగూడ ఎస్ఐ,మాజీ ఎంపిటిసి ఊరుపక్క నగేష్,అశోక్ గౌడ్,గణేష్ గౌడ్,యాదగిరిగౌడ్,రవి,అనంతుల వెంకటేష్ గౌడ్,గిరి యాదయ్య,ఏర్కొండ అబ్బయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంల అధికారుల బేఖాతర్

**మర్రిగూడ,జనవరి15,ప్రభాతవార్త:** సమయపాలన,గైర్హాజరులో ఉన్న మర్రిగూడ మండల అధికారుల నిర్లక్ష్యం ఒకవైపు,ప్రజా ప్రభుత్వం సిఎం నియమ నిబంధనలను తుంగలో తొక్కి,జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారన్న విమర్శలు అధికారులపై తీవ్రంగా ఉన్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు వెనెకబాటుకు గురైందని జనగణ సర్వేలో కూడా మరింత నిర్లక్ష్యంగా వహించారన్న విమర్శలు మండల సంబందిత అధికారులపై తీవ్రంగా ఉన్నాయి. ప్రజలకు అందజేయాల్సిన కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు,రైతు భరోసా తదితర అంశాలలో ప్రజలకు చేరవేయాల్సిన సమాచారాన్ని పూర్తి స్థాయిలో అందించక పోవడం అధికారుల నిర్లక్ష్యంగా చెప్పకనే చెప్పవచ్చు.జిల్లా కలెక్టర్ మండలాన్ని సందర్శించే సమాచారాన్నిగాని,ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేసేందుకు సంబందిత మండల విలేకరులకు ఆమడ దూరంలో ఉంచడం,మర్రిగూడ మండలం వెనుకబాటుకు గురి కావడానికి నిదర్శనం.మర్రిగూడ మండలాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మర్రిగూడ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా మాల మహానాడు మీడియా అధ్యక్షులుగా గోగు బాలసైదులు

**కట్టంగూర్, జనవరి 15, ప్రభాతవార్త** ఉమ్మడి నల్లగొండ జిల్లా మాల మహానాడు మీడియా అధ్యక్షులుగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన గోగు బాల సైదులును నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బుర్రుల వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు లకుమాల మధుబాబు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నల్లగొండ అధ్యక్షురాలు అంగరాజు స్వర్ణలత, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు సంత వరప్రసాద్, సూర్యాపేట మహిళా కార్యదర్శి కురపాటి జ్యోష్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోగు బాల సైదులు మాట్లాడుతూ తనను నియమించిన జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు నాతోటి మాల మహానాడు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ఎంపీడీవో ఆఫీసులో సమావేశం

## మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 15** తెలంగాణ ప్రభుత్వం నాలుగు ప్రజా సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు నాలుగు పథకాలు జనవరి 26వ తేదీ నుండి ప్రారంభించుచున్నది ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నాలుగు పథకాలు పూర్తి పారదర్శకంగా అమలు చేయుటకు సంబంధించిన ఆదేశాలను క్షేత్రస్థాయి అధికారులకు ఇచ్చుటకు నకిరేకల్ మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పై నాలుగు పథకాలు రైతు భరోసా పథకానికి సంబంధించి రైతులు వ్యవసాయం చేయుటకు అను కూలమైన అన్ని భూములకు రైతు భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు అదేవిధంగా సాగుకు అనుకూలంగా లేని రాళ్ల గుట్టలు రియల్ ఎస్టేట్ వెంచర్లు ప్రభుత్వ సేకరించిన భూములు వీటికి రైతు భరోసా వర్తించదని తెలిపారు వీటిని గుర్తించుటకు 16.01.2025 నుండి20.01.202 వరకు రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామములో తిరిగి ఆ భూములను గుర్తించడం జరుగుతుంది. అదేవిధంగా వాటి వివరాలను20.01.2025 నుండి25.01.2025 న జరిగే గ్రామ సభలో ప్రదర్శించి తుది జాబితా తయారు చేయడం జరుగుతుంది అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి గుంట భూమి కూడా లేని గత సంవత్సరం రెండు పని దినాలను మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నమోదు చేయబడిన కుటుంబానికి సంవత్సరానికి12000/ ఇవ్వడం జరుగుతుంది రేషన్ కార్డు లేని వారికి గత సంవత్సరం సర్వే జరిగిన ఆ జాబితా పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చి రేపటి నుండి క్షేత్రస్థాయిలో తిరిగి అభ్యర్థులను గుర్తించి గ్రామసభ లో ప్రదర్శించి తుది జాబితా తయారు చేయడం జరుగుతుంది ఇందిరమ్మ గృహాలు సర్వే జరిగింది అందులో నిరుపేదలను గ్రామ సభలో ఆమోదించి తుది జాబితా తయారు చేయడం జరుగుతుంది కావున అందరూ గ్రామ మరియు మండల స్థాయి అధికారులు రానున్న పది రోజులు ఈ నాలుగు పథకాలకు సంబంధించిన అభ్యర్థులైన లబ్ధిదారులను ఎటువంటి తప్పులను అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో విచారణ చేసి గ్రామ సభకు ప్రదర్శించి గుర్తించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఎంపీడీవో ఎమ్మార్వో ఏవో ఎంపీవో మరియు అందరు పంచాయతి కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు




# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 15*



నకిరేకల్ మండలం తాటీకల్ గ్రామంలో ఏకలవ్య యూత్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీల ప్రారం భోత్సవ కార్యక్రమంలో అతిథిగా పాల్గొని ప్రారంభించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మొగిలి శేఖర్ తాటికల్ గ్రామ శాఖ అద్యక్షులు పొల్లెగోని వెంకటేష్, రాములు, వెంకన్న, ఉపేందర్, శిరీ, శ్రీకాంత్,అనిల్,యాదగిరి, మరియు గ్రామానికి చెందిన చెందిన నాయకులు, మరియు క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి అత్తారింటికి వెళ్లొస్తూ.. అనంత లోకాలకు

*చిట్యాల రూరల్, జనవరి 15, ప్రభాతవార్త :*



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అత్తారింటికి వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వెళుతున్న ఓవ్యక్తికి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఈనెల 14వ తేదీ రాత్రి చోటుచేసుకుంది. చిట్యాల పోలీస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కె. మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మాసి స్వామి (33) తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు తన అత్తగారిళ్ళైన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్ళి 14వ తేదీ రాత్రి తన స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లంలకు తిరిగి వెళుతున్నాడు. ఈక్రమంలో వెలిమినేడు శివారులోకి చేరుకోగానే హైదరాబాద్ వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈఘటనలో స్వామి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

# ఏపూర్ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, జనవరి 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని యువజన కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా యువజన నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గుమ్మి నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వలిగొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మన్నె సురేష్, కోశాధికారిగా మందుల శివకుమార్, సలహాదారులుగా సుర్గి కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా మన్నారు. అనంతరం వారిని పలువురు ఘనంగా సత్కరించి, శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుర్గి లింగ స్వామి, పార్టీ కోశాధికారి బండ శేఖర్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండ మహేష్, తాటి సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7మిడ్ వే హోటల్ లో వైభవంగా సంక్రాంతి వేడుకలు

## సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు









**చిట్యాల రూరల్, జనవరి14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని 7మిడ్ వే హోటల్లో వైభవంగా జరుపు కున్నారు. హోటల్ ఆవరణలో మహిళ సిబ్బంది ముత్యాల ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలకు పిండికొమ్మలు, పసుపు, కుంకుమలతో అలంకరించి, నవధాన్యాలతో పూజించారు. మహిళలు పెద్ద పెద్ద ముగ్గులను పోటాపోటీగా వేశారు. భోగి మంటలు వేసి చలి కాచుకున్నారు. పతంగులను ఎగురవేసి సందడి చేశారు. మహిళా సిబ్బంది హోటల్ కు వచ్చిన మహిళలకు మెహెందీ పెట్టారు. హోటల్ లో నిర్వహించిన హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు కస్టమర్లను ఆకట్టుకున్నాయి. పల్లె సంప్రదాయాలు కనుమరు గవ్వకుండా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటెలా నిర్వహించడం అభినందనీయమని పలువురు హోటల్ నిర్వాహకులను అభినందించారు. మంగళవారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని హోటల్ కు కుటుంబ సమేతంగా విచ్చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి హోటల్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి కానుకను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ముగ్గులు ఏకాగ్రతను పెంపొందిస్తాయి

**నార్కట్‌పల్లి, జనవరి 15 ప్రభాతవార్త** ఆకాశంలో చుక్కలను క్రమంలో పేర్చి చూడచక్కని ఆకృతులను రూపొందించినట్లుగా మహిళలు చుక్కలను క్రమంలో పేర్చి అందమైన రంగవల్లులను తీర్చిదిద్ది రంగులతో నింపడంవల్ల వారి ఏకాగ్రత ఎంతగానో మెరుగుపడుతుందని, అంతటి శక్తి గల వారు కాబట్టే నేటు స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న అన్నారు.సంక్రాంతి సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కేవలం వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందు భాగాన ఉంటున్నారని అయినా సమాజంలో మహిళ లకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రతి మహిళ ప్రశ్నించిన రోజే సమాజం పురోగతి చెందుతుందని, చట్టసభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి సమసమాజంలో ముందు ఉండవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య, యనమల శ్రీను, ఈసం మల్లయ్య, అరుణజ్యోతి, అండాలు,పూలమ్మ, పద్మ జ్యోతి తదితర మహిళలు, పార్టీ నాయకులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.



# పల్లెల్లో సంక్రాంతి సంబురం.. తాకింది అంబరం

*చిట్యాల రూరల్, జనవరి 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని పల్లెల్లో సంక్రాంతి, కనుమ పండుగ సంబురా లను అంబరాన్నంటేలా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి, కనుమ నేపథ్యంలో గ్రామాల్లో చిన్నారుల పతంగుల సందడితో పాటు వేకువజామునే యువతులు, మహిళలతో కలిసి ఇళ్ల వాకిట్లో ముగ్గులు వేసి వాటికి రంగులద్ది గొబ్బెమ్మలను పెట్టి, నవధాన్యాలు పోసి అందంగా తీర్చి దిద్దడంతో వాకిళ్ళు కళకళలాడాయి. దీంతో యువతులు, మహిళలు ఇంటి ముంగిట వేసిన ముగ్గులు చూసి మురిసిపోయారు. కుటుంబ సభ్యులతో చిన్నాపెద్దా సంతోషంగా గడిపారు. మాంసాహారం, పిండి వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామాల్లో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. పట్టణాల్లో స్థిరపడిన వారు సైతం పల్లెలకు చేరుకోవడంతో పల్లెల్లో సంక్రాంతి సందడి కనిపించింది.

# ప్రభుత్వ పథకాలను నల్గొండ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రీపాటి**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 15** ఇందుకు గాను పక్కా ప్రణాళిక తో గ్రామాలకు వెళ్లాలని అన్నారు .ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు .ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా ,జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేయాలని చెప్పారు. రైతు భరోసా కి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి ,తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు .ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని , వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని ,ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు ,రాళ్లు రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని ,అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగు తుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10 నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని, అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగు తుందని ఆమె వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు




## లక్ష్మి నరసింహస్వామి ఆశిస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,జనవరి15,ప్రభాతవార్త:** లక్ష్మి నరసింహస్వామి ఆశిస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండల పరిధిలోని వింజమూరు గ్రామపంచాయతీ బట్టుగూడెం గ్రామంలో మంగళవారం సంక్రాంతి సంబరాలకు ఎమ్మెల్యే హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి నరసింహస్వామి ఆశిస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్,రవి నాయక్,మండల పార్టీ అద్యక్షులు నాగభూషణం, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపిటిసి సదానందం, రాజు,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న II మంది ఏ.యస్.ఐ లకు, యస్.ఐ లుగా పదోన్నతి

**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి**
**పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 15** పదోన్నతి పొందిన యస్.ఐ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్**





**కట్టంగూర్, జనవరి 15, ప్రభాతవార్త** రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథ కాలకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు నిర్వహించే సర్వేను పకడ్బందీగా చేపట్టాలని నల్లగొండ నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అధికారులు ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ, ఎంపీడీఓ, వ్యవసాయం, ఉపాధి. పలుశాఖల ఏఓలు, పంచాయితీ కార్యదర్శులకు సర్వే పై నిర్వహించినే అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలకు కేటాయించిన మానిటరింగ్ అధికారులు ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల పై సర్వే నిర్వహించటం జరుగుతుందని, ఈ నెల 21 నుంచి 24 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, రైతు వేదికల్లో గ్రామ సభలు నిర్వహించి పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఈ నెల 26న ఎంపిక చేసిన వారిలో 10 శాతం మందికి పథకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జేడీ, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు. మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఓ రాంమోహన్, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, ఆర్ఐ సిరిగిరి కుమార్ రెడ్డి, పలు శాఖలు ఏఈఓలు, పంచాయితీ. కార్యదర్శులు ఉన్నారు.

## స్వామి వారి అభిషేక సామాగ్రి అందజేత

*నార్కట్పల్లి, జనవరి 15 ప్రభాతవార్త*



నార్కట్పల్లి పట్టణంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామి వారికి నిత్యం నిర్వహించే అభిషేకాలకు ఉపయోగ పడేందుకు గాను ఇత్తడి గంగాలం, అభిషేకం కలశాలను పట్టణ కేంద్రానికి చెందిన బూరుగు సంతోష్ లిఖిత దంపతులు అందజేశారు.స్వామి వారికి అభిషేకములకు ఉపయోగపడే సామాగ్రిని అందించడం పట్ల ఆలయ అర్చకులు, అభివృద్ధి కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని, మన ఊరు మన గుడి అనే భావంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాలని కమిటి సభ్యులు కోరారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.

## కీడలు మానసిక స్ఫూర్తిని పెంపొందిస్తాయి

*నార్కట్పల్లి, జనవరి 15 ప్రభాతవార్త*



క్రీడలో మనలో మానసిస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, ఏకాగ్రత, సమిష్టి కృషిపై నమ్మకం, పోరాడే తత్వం, గెలవడానికి సంకల్పబలం వంటివి అందిస్తాయని నార్కట్పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ అన్నారు.సంక్రాంతి సందర్భంగా మండలంలోని కొండపాకగూడెం గ్రామంలో కిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సాగు చేయని భూములను గుర్తించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పర్యాటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్ర స్థాయి పర్యటనల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములను గుర్తించాలన్నారు.సాగు చేయని భూములలో రాళ్లు, గుట్టలు ను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణం లోని లే అవుట్ లు, నాలా గా మార్చిన భూములను,ఇండస్ట్రీ లకి సంబందించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకం కు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. తదుపరి సాగు చేసే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయలను రైతు భరోసా పథకం క్రింద



ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు . ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ సుక్కిద్దీన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను ఎంపిక చేస్తే అట్టి అధికారులపై చర్యలు తప్పవు

**రాజపేట రైతు వేదికను ఆకస్మికంగా సందర్శించి**

**హెచ్చరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

*... రాజాపేట, జనవరి 15 ప్రభాతవార్త*



రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాలో అనర్హులను ఎంపిక చేసిన ఉద్యోగుల అధికారులే బాధ్యులు అవుతారని వారిపై చర్యలు తప్పవని ప్రభుత్వం కూడా పారదర్శకంగా పనిచేయాలని చెబుతున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయానికి అనుకూలంగా లేని భూమి ఎంపిక రైతు భరోసా జాబితా డాటా ఎంట్రీని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణి, ఏవో పద్మజ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతు భరోసా డాటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్ పూర్తి మండల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 16వ, తేదీ నుండి 20వ తేదీ వరకు ఫీల్డ్ ఎంక్వయిరీ చేయాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా ఉండాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయన్నారు. రాజపేట మండలంలో టీం వర్క్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే కార్యక్రమాన్ని లబ్ధిదారుల ఎంపిక కొనసాగించాలని ఆయన సూచించారు. ఆత్మీయ భరోసా విషయంలో తగు సూచనలు ఇచ్చారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యత అధికారుల వేయనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎన్నికల శ్యాంసుందర్, తాసిల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణి ఏవో పద్మజ, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి ఆర్ఐ రమేష్, నర్సింములు,పంచాయతీ కార్యదర్శులు, ఏవోలు పాల్గొనగా నిర్వహణ పట్ల అందరినీ కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్ లను రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు. అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాల అమలు సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

**-నేటి నుండి రైతుభరోసా, రేషన్‌కార్డుల గుర్తింపు**

*మిర్యాలగూడ, జనవరి 15 ప్రభాతవాం*

_ ప్రభుత్వ ప్రాధామ్యాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలబ్ధిదారుల ఎంపికకు ఈనెల 16 నుండి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మిర్యాలగూడ మండల ప్రత్యేకాధికారి,ఏడిఎ దేవ్‌సింగ్, మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబులు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారుమాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం చేయనున్న రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో అర్హులైన లబ్దిదారుల ఎంపిక కొరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన గ్రామసభలను ఈనెల 21 నుండి 24 వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయి సర్వేలో ముసాయిదా అర్హుల జాబితాను రూపొందించి, గ్రామసభల్లో వాటిలో అర్హులైన వారి జాబితా ఈమోదం పొందాలన్నారు. దీనిపై గ్రామాల్లో విస్తృత



ప్రచారం కల్పించి గ్రామసభల తేదీలను ముందస్తుగా ఆయా గ్రామాల్లోతెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపిఒ మాతంగి రమేష్, వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్,సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, మండల ఆర్‌ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, ఎఆఒలు రమేష్‌నాయక్, షఫీ, రెవిన్యూ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పతకాల ఎంపిక పారదర్శకంగా జరగాలి

*.మాడుగులపల్లి, జనవరి 15 ప్రభాతవార్త*

.మండలపరిషత్ కార్యాలయం లో, ప్రభుత్వం ప్రజలకు అందించనున్న ఆరు గ్యారంటీ ల లో భాగంగా, ప్రభుత్వం అందించనున్న నాలుగు పథకాలైన, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. వంటి పథకాల కు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా జరగాల ని, అందుకు సంబంధించిన, విధి, విధానలపై, లబ్ధిదారుల ఎంపిక,ప్రక్రియ కు సంబంధించిన అంశాలపై, బుధవారం నాడు మండల (ఎమ్ పిడి ఓ ) కార్యాలయంలో, మండల స్పెషల్ ఆఫీసర్ (ఎస్ ఓ ) వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల ఎంపిక, పథకాల, విధి విధానాలపై అధికారులకు, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఇందులో భాగంగా అధికారులకు,పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో, ఎమ్ పి డి ఓ, తిరుమల స్వామి, తహసీల్దార్ శ్రీరామ్ సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ శివరాం, ఆర్ ఐ లు, పంచాయతీ కార్యదర్శులు, మొదలగు వారు పాల్గొన్నారని పత్రిక సమావేశం లో తెలిపారు.

# సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయాన్నికలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*ప్రభాతవార్త, మోటకొండూర్*



మండల సబ్ రిజిస్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో,రైతు బరోస ఎంపిక కార్యక్రమం లో అధికారులు పారదర్శకంగా నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శాంతి లాల్, డిప్యూటీ తహసిల్దార్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, ఏవో రమాదేవి ఎ ఈ ఓ సంధ్య , శివాని తదితదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల అమలు సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

**: మండల ప్రత్యేకా ధికారి లీల.**

*త్రిపురారం. ప్రభాతవార్త:*



పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసెం దుకు నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి. జు లీల అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, వ్యవసాయ శాఖ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక కొరకు ఈనెల 21 నుండి 25 వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో నాలుగు బృందాల ఆధ్వర్యంలో నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రదేశాలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్న ట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో సర్వే బృందాలు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టి గ్రామ సభలో ఆమోదం పొందాలన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా సర్వే లో సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపును మండలంలోని 16 రెవె న్యూ గ్రామాలలో రెవె న్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, మండల వ్యవసాయ అధికారి పార్వతి చౌహాన్, మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్, ఎం.ఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏ ఆర్ ఐ సంతోషి, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# ఆటలు ఆహ్లాదాన్ని కల్పిస్తాయి

*: మాడుగులపల్లి, జనవరి 15 ప్రభాతవార్త.*

క్రీడలు, మానసిక ఆనందాన్ని, శారీరక దృఢత్వానికి, పండుగల వేళ, గ్రామీణ ప్రాంతాలలో చక్కటి ఆహ్లాదాన్ని కల్పిస్తాయని, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, చిరుమర్తి గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ప్రారంభించిన, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమం లో, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్ పి టీ సి కళింగ రెడ్డి, చిరుమర్తి మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం,క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

తిపురారం,ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులతో ప్రత్యేక ఆకర్షణయంగా ముగ్గులు వేశారు. వర్ణ శోభిత పైన కళాకాంతులతో రంగు రంగుల ముగ్గుల్ని వేయడంతో పాటు హ రిదాసుల కథలు, గంగిరెద్దుల విన్యాసాలు కన్నుల పండుగగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని కంపాలపల్లి, కంప సాగర్ తదితర గ్రామాలలో ఔత్సా హకులైన యువజన సంఘాల సభ్యులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల మేళయింపుతో



రంగవల్లులతోపాటు, పతంగుల ను ఎగరవేయడం, రుచికరమైన పిండి వంటలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను ప్రశాంతమైనవాతావరణంలో కోలాహలంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో నివాసముండేవారు పండుగకు సొంత గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలలో సందడి నెలకొంది.

## మంత్రి కోమటిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకుడు జిపిఆర్

.మాడ్గులపల్లి, జనవరి 15 ప్రభాతవార్త.

రాష్ట్రరోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తోపుచర్ల గ్రామపంచాయతీ కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి (జి పిఆర్ ) మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాడి, పంటలు,సమృద్ధిగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కృతమై జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని (పిఆర్ ) ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయన, మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

## మిర్యాలగూడ వార్త



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలహీనవర్గాలకు అవకాశం కల్పించాలి

### -అశావాహులు సంద్రాల వెంకన్నయాదవ్

మిర్యాలగూడ, జనవరి 15 ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలహీనవర్గాల అభ్యర్థికి అవకాశం కల్పించాలనిబిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సంద్రాల వెంకన్నయాదవ్ అన్నారు. బుధవారం స్థానికంగా అయన వ ా ట్లా డ ు తా ూ వ ా ర్చి లో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు బిసిలను విస్మరించి అగ్రకులాల వారిని అభ్యర్థులుగా ప్రకటించాయన్నారు. బిసి ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలతో పాటు, ప్రజా బహుల్యంలో మనుగడసాగిస్తున్న ఇతర రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, అ విధానం మారాలంటే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బిసిల రాజ్యాధికార నినాదంతో బిసిలు పోటీలో ఉండే అవకాశముందన్నారు. విద్యావంతుడిగా బిసినినాదంతో వాళ్ల ఎన్నికల్లో బిసి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన తాను, అభ్యుదయ, సోషలిస్ట్ భావాలతో , ఉపాధ్యాయ సమస్యలపరిష్కారం కొరకు పూర్తి అవగాహనతో ఉన్న పిఆర్టియులో క్రియాశీలకంగా ఉంటూ చిత్తశుద్ధితో పనిచేస్తున్న తనకు అవకాశం కల్పించాలనికోరారు. సామాజిక స్పృహ కలిగిన బిసిలందరూ ఏకమై తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలన్నారు.

## పల్లెల గ్రూప్ రేఖలు మార్చే విధంగా మన ఊరు మన ఎమ్మెల్యే

వేములపల్లి,జనవరి 15 ప్రభాతవార్త

:గడపగడపకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను తీసుకువెళ్లాలి ప్రతి కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటామిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సబండావర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమని పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆమనగల్ గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయంలో అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. మన ఊరు మన ఎమ్మెల్యే పోస్టర్ ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను గడపగడపకు తీసుకుపోయే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం లోని పల్లెలన్నీ రూపు రేఖలు మారుస్తానన్నారు అనంతరం ఆమనగల్లు లక్ష్మీదేవి గూడెం గ్రామానికి సంబంధించిన మంజూరైన కళ్యాణ్ లక్ష్మి చెక్కులను 15 మంది లబ్ధిదారుల చెక్కులను పంపిణీ చేశారు. సంక్రాంతి తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12000 రైతు కూలీలకి 12000 అందిస్తామని అన్నారు. అంతకుముందు కాంగ్రెస్ శ్రేణులు మహిళలు కోలాట ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ,పీసీసీ సభ్యులు చిరుమర్రి



కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, పుట్టల కురుపయ్య, డిసిసి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, రేగటి రవీందర్ రెడ్డి, చలపట్ల శ్రీనివాస్ రెడ్డి, గుడి చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్ ,నాగవెల్లి మధు, పుట్టల పెద్ద వెంకన్న ,సిఐ వీరబాబు ,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ స్పందన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వలంపట్ల ప్రవీణ్ ,పిల్లల సందీప్ , దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, వలంపట్ల అబ్రహం, కోలా సైదులు ,పెరుమాండ్ల నగేష్, పెరిమండ్ల కవిరాజు ,జోజి నార్ల అజయ్, కోల పెద్ద సైదులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ, జనవరి 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో విటి ఫౌండేషన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోసంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వ హించారు. విజేతలకు ఎమ్మెల్యే తనయుడు బత్తుల సాయిప్రసన్నకుమార్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం 285 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేయగా ఏడుగురికి ఉత్తమ ముగ్గుల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్, నాయకులు లింగంపల్లి వెంకన్న, తలకోలా వెంకటరెడ్డి,లింగంపల్లి శ్రీనివాస్, దొండ వీరయ్య, అంజయ్య, బిక్షం, వెంకటయ్య, మధు, సైదులు, లక్ష్మయ్య, బలరాములు,రాములు, చంద్ర, బబ్లూ, ఏడుకొండల్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న విగ్రహానికి రేఖ ఫౌండేషన్ లక్ష రూపాయల విరాళం

.నాగారం జనవరి 15 ప్రభాతవార్త

గారం మండల కేంద్రం లో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పుతున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య విజ్ఞప్తి మేరకు తన వంతు సహకారంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రేఖ చారిటబుల్



ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి రేఖ బోయినపల్లి 1 లక్ష రూపాయలు చెక్ ను విరాళంగా తన సొంత గ్రామం అడివెంల లో సంఘ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం,గౌడ సంఘం నాయకులు ఆనంతుల వెంకటయ్య ఆనంతుల యాదగిరి ఆనంతుల సోమశేఖర్,కాంగ్రెస్ నాయకులు అక్కెనపల్లి వెంకన్న ఎలుక క్రాంతి పాల్గొన్నారు.

## ఏఎస్ఐ వర్కాల వెంకటయ్య కు ఎస్ఐ గా పదోన్నతి

.నాగారం జనవరి 15 ప్రభాతవార్తాగారం

పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న వర్కాల వెంకటయ్య(వెంకట రాములు )ఎస్ఐ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ ఎస్ ఐ బ్యాడ్జి ని అందజేసి అభినందించారు.నెమ్మికల్ గ్రామానికి చెందిన వెంకటయ్య పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ



అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పదోన్నతి పొందడం ఎంతో గర్వంగా ఉన్నదని అన్నారు. ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సైగా పాదోన్నతి పొందడం తో నాగారం పోలీసు స్టేషన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## రైతు భరోసాలో తప్పకుండా నమోదు చేయించుకోవాలి

నాగారం జనవరి 15 ప్రభాతవార్త

ప్రతి ఒక్క రైతు సాగు భూమిని రైతు భరోసాలో తప్పకుండా నమోదు చేయించుకోవాలని సూర్యాపేట జిల్లా డీఈవో నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎమ్మార్సీ భవనంలో రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో మారయ్య ఏవో కృష్ణకాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

నాగారం ప్రభాతవార్తాగారం

రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగారం మండల కేంద్రం లోని సూర్యాపేట జనగామ జాతీయ రహదారి 365 బి పై ఎస్సై ఐలయ్య బుధవారం వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. హెల్మెట్,లైసెన్స్ లేకుండా వాహనాలు నడప ొద్దన్నారు.మద్యం తాగి డ్రైవ్ చేయ ొద్దని, సెల్ఫోన్ వాడొద్దని,సీట్ బెల్ట్ ధరించాలని,వేగంగా నడ పొ ద్దని,రోడ్ల పైన వాహనాలను నిల పొద్దని చెప్పారు. వాహనదారులు



,వాహన పత్రాలను లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా తో పవిత్ర కాబా సందర్శన

హుజూర్ నగర్ టౌన్, జనవరి 15, ప్రభాతవార్త :

ముస్లింలు సంవత్సరకాలంలో ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా చేసే పవిత్ర మక్కా తీర్థయాత్రను ఉమ్రా అంటారని హుజూర్ నగర్ ముఫ్తి గౌసుద్దీన్ అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని మస్జీద్ ఎ ఉస్మానియాలో మంగళవారం ఉమ్రాకు బయలుదేరుతున్న 25 మంది ముస్లిం యాత్రికుల బృందానికి ముఫ్తి గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఉమ్రా శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ అరబ్బీ భాషలో ఉమ్రా అనగా పవిత్ర కాబాను సందర్శించడమని ఉమ్రా అంటే 15 రోజుల పాటుప్రతి ముస్లిం వెళ్లే ఇస్లామిక్ తీర్థయాత్ర అని తెలిపారు. ఈ 15 రోజుల యాత్రకు వెళుతున్న ముస్లింలు పవిత్ర ప్రాంతాలైన మక్కా, మదీనాలలో ఉన్న పవిత్ర మస్జీద్ లను సందర్శించుకుని ఉమ్రాయాత్ర ప్రశాంతంగా భక్తితో విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగిరావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఉమ్రా యాత్రకు బయలు దేరుతున్న ఇస్లామిక్ యాత్రికులను ఈ కార్యక్రమంలో భాగంగా పూలమాలలతో సత్కరించారు. పవిత్ర దైవ గృహం కాబా వద్ద రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాల కోసం దువా చేయాలని పలువురు ముస్లిం మత పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు



# ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 15, ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగలో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకత ను వెలికి తీస్తాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. హుజూర్ నగర్ పట్టణం లోని 10వ వార్డు లో సిపిఎం పార్టీ అద్వర్య లో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కేవలం గృహానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెంది స్వయం శక్తితో ఎదగాలని కోరారు. గతంలో మహిళ లు బయటికి రాని రోజుల్లో మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ వంటి ఎంతో మంది చేసిన సామాజిక పోరాటాల వల్ల నేటి మహిళల కు ప్రత్యేక హక్కులు లభించాయన్నారు. నేటి మహిళ లు మహిళా సమస్యల పై అవగాహన కలిగి ఉండి సమస్యల పై ఐక్యంగా నిలబడి పోరాటాల కు ధైర్యం గా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం , వట్టేపు సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తంగెళ్ల వెంకట చంద్ర, మద్దెల జ్యోతి, నాయకులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, దుగ్గి వేణు, ఇందిరాల త్రివేణి, ఇందిరా ల లక్ష్మి, పాశం వెంకట నారాయ ణ, ఇందిరాల శ్రీను, ఇందిరాల నరసింహ, ఇందిరాల రాము న్యాయ నిర్ణేతలు పద్మ కుమారి, పబ్బతి స్రవంతి, రేపాకుల కోటయ్య , దుగ్గి వర్మ, కొప్పుల రాంరెడ్డి, రేపాకుల చంద్రశేఖర్, దుగ్గి సాయి, వర్మ, గూడెపు గోపి పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన భారీ మహా అన్నప్రసాద వితరణ

మేళ్లచెరువు జనవరి 15 ప్రభాతవార్త





స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సం క్రాంతి, కనుమ సందర్భంగా దాతలు అనుముల రామారావు దంపతులు వేలాది మంది భక్తులకు భారీ స్థాయిలో మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పవళింపుసేవ, డోలోత్సవం, పల్లకీ సేవలు, వివిధ రకాల కనుమ పూజలు,అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండ లో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురంలో వేంచేసియున్న రామా లయంలో సంక్రాంతి, కనుమ సంబరాలు, పూజలు, పలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వాహ ణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ , యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, వేదాంతం వరప్రసాదాచార్యులు, నర్సింహా చార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్క ుమారాచార్యులు, చీమల కొండ నాగవరప్రసాదశాస్త్రితోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన సంక్రాంతి పోటీలు

హుజూర్ నగర్ రూరల్ , జనవరి 15 , ప్రభాతవార్త :


పల్లె పండగ సంక్రాంతిని సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలు సమైక్యతను పెంపొందిస్తాయని ...ప్రజలు స్నేహపూర్వకంగా ఉండటానికి ఉపయోపడతాయని సినీనిర్మాత కట్టా హరీష్ అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాసాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ ఆర్ ఐ యలమంచిలి శ్రీనివాస చౌదరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు సంక్రాంతి గ్రామస్థాయి ముగ్గుల పోటీలు, పురుషులకు మండలస్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలని చెప్పారు. ముగ్గుల పోటీలు గ్రామీణ ప్రాంత మహిళల్లో ని నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీయడంలో రంగవల్లులు మంచి గుర్తింపు తెచ్చిపెడతాయని అన్నారు. పోటీలలో ముగ్గులు వేసేందుకు పెద్ద ఎత్తున ఉత్సాహంగా మహిళలు పాల్గొనడం చాలా అభినందనీయం అన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి ఎరుకల వాణి , రెండో బహుమతి వల్లపు దాసు దీక్షిత, మూడో బహుమతి కుక్కడపు సరిత, నాలుగవ బహుమతి చిమట జ్యోతి ,ఐదవ బహుమతి పోలబోయిన మోనిక కు లభించాయి. వీరితో పాటు పోటీలలో పాల్గొన్న 467 మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. వాలీబాల్ క్రీడల్లో ప్రథమ బహుమతి లింగగిరి గ్రామానికి చెందిన ఏ టీం , రెండవ బహుమతి శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జయ భీమ్ యూత్, మూడవ బహుమతి ఫ్రెండ్స్ యూత్ శ్రీనివాసపురం ఆటగాళ్లు దక్కించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , చౌదరి యూత్, గ్రామ యువకులు ,జై భీమ్ యూత్ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా ఎంపికైన కొత్తా లక్ష్మణ

నేరేడుచర్ల జనవరి 15 ప్రభాతవార్త



వాసవి క్లబ్ జిల్లాచైర్మన్ గా నేరేడుచర్ల కు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా లక్ష్మణ్ నియమితులు కాగా బుధవారం వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నియామక పత్రాన్ని అందజేశారు, లక్ష్మణ్ 2023 నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులుగా వాసవీ క్లబ్ అంతర్జాతీయ, జిల్లా అవార్డులు అందుకని పలువురి ప్రశంసలు పొందారు. 2024 సంవత్సరం లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా పనిచేసి జోన్ లోని వాసవి,వనితా క్లబ్ లు విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేశారు, ఆయన చేసిన సేవలను గుర్తించి 2025 సంవత్సరానికి జిల్లా చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా చైర్మన్ గా నియమించిన జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా చైర్మన్ గా వాసవి వనిత క్లబ్బులకు మరిన్ని సేవలందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు, లక్ష్మణ్ నియామకం నేరేడుచర్ల వాసవి , వనితా క్లబ్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.

# సాంప్రదాయ సిద్ధంగా సంక్రాంతి సంబరాలు

నేరేడుచర్ల జనవరి 16. ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణము మండలంలో మూడు రోజులపాటు సంక్రాంతి పండుగను అత్యంత సాంప్రదాయ సిద్ధంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు, బుధవారం పొంగల్ గురువారం కనుమ పండుగను అత్యంత ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు, చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా గాలి పటాలను నింగినంటేలా ఎగరవేస్తూ ఉత్సాహంగా గడిపారుబుధవారం సంక్రాంతి రోజున కొత్త అల్లుళ్లకు, కూతుళ్లకు నూతన వస్త్రాలు సమర్పించారు. గురువారం కనుమ రోజున రైతులు పాడి పశువులను, వ్యవసాయ పరికరాలను నీళ్లతో కడిగి శుభ్రం చేసి పూజించారు. నేరేడుచర్ల పట్టణంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం, కోదండ రామాలయం , శ్రీ విజయ దుర్గ ఆలయాలలో దేవతామూర్తులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పండగ సందర్భంగా విధులు గృహాలు బంధుమిత్రుల రాకతో సందడిగా కోలాహలంగా కనిపించాయి

# ముగ్గుల పోటీల లో విజేతలకు బహుమతుల ప్రధానం

నేరేడుచర్ల జనవరి 15 ప్రభాతవార్తనేరేడుచర్ల

మండలం జానల్ దిన్న గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున మాట్లాడుతూ భోగితో ప్రారంభమై మకర సంక్రాంతి కనుమతో మూడు రోజులపాటు సాగే సంక్రాంతి పండుగ వ్యవసాయదారిత పల్లె సంస్కృతి సాంప్రదాయాలలో ప్రత్యేకతను చాటుకుందని రైతులు పండిన పంటలు రాశులతో ఇండ్లుకళకళలా డుతుండగా రైతు జీవితాల్లో సంక్రాంతి శోభ నిండుదనాన్ని రంగవల్లులతో భోగి మంటలతో గొబ్బెమ్మలతో గంగిరెద్దులఆటలతో పిల్లలు పెద్దలు ఆనంద ఉత్సవాల నడుమ జరుపుకునే ప్రకృతి పండుగ మకర సంక్రాంతని ప్రతి ఒక్కరు గ్రామాల్లో ఐక్యమత్యంతో కలిసి ఇలాగే పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు నవీన్ కుమార్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి సందీప్ సతీష్ పెంటయ్య అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు



# రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను పారదర్శకంగా

*తుర్కపల్లి, జనవరి 15 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ జగదీష్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఎకరాకు 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. భూభారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందజేయబడుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు. రైతు భరోసా పథకం కు ఈనెల 26 నుండి అమలు చేయబడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా ఒక్క విడత 6000 చొప్పున సంవత్సరానికి 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న వారికి సంవత్సర ఆదాయము 1,50,000 వరకు



ఉండాలని, మూడు ఎకరాల తరి, ఏడు ఎకరాలు కుష్కి లోపు ఉండాలని అన్నారు .గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను పారదర్శకంగా సర్వే నిర్వహించి నివేదికను 26వ తేదీన గ్రామసభల్లో ప్రతిపాదించాలని తెలిపారు. అర్హులైన వారిని గ్రామసభల్లో గుర్తించి నివేదికను కలెక్టర్కు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, తాసిల్దార్ దేశ నాయక్, ఏడిఏ శాంతి నిర్మల, ఏవో ఉమాశ్రీ, డి ఈ శైలేందర్, కార్యాలయ పర్యవేక్షకులు జే వినోద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ఐలు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కువ ార్,పంచాయతీ కార్యదర్శిలు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం అమలు చేయాలి

*తుర్కపల్లి, జనవరి 15 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల చంద్ర స్వామి, మంద శంకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంకకు డప్పు వేసుకొని తరలిరావాలని, జనవరి 27న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి డప్పు ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెపాటి చంద్రహాస్ కళా నేతల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జేరిపోతుల కరుణాకర్, మండల అధ్యక్షుడు వంగరి శ్రీకాంత్, నాయకులు కొండాపురం శ్రీహరి, వంగరి రమేష్, కొండాపురం నరసింహ, కొండాపురం సురేష్, వంగరి కార్తీక్, వంగరి భారత్, వంగరి శశి, బిచ్చల బూరుగ ప్రసాద్, కొండాపురం అనిల్ ,బిచ్చల ప్రణయ్ పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన

*రాజపేట, జనవరి 15 ప్రభాతవార్త*



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాత్రి రాజపేటలో ఉత్సా ప ాంగా సాగింది. రాజపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్త న జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ సత్యనారాయణ, ఆడెపు శేఖర్,మఠంల రమేశ్వర్ దాస్, నంగునూరు రాజు, బీర్రు శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*రాజపేట, జనవరి 15 ప్రభాతవార్త*



రాజాపేట మండలం చల్లూరు కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండరు ను శాసన సభ్యు లు,ప్ర భుత్వ విప్ బీర్ల ఐలయ్య ,భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి సభ్యులు క్యామ మల్లేశం ల చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు చెట్కూరి కుమార్ ,గుట్ట మండల మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,గుట్ట మండల జడ్పీటీసీ అనురాధ, సంఘం ,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు,ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్,మండల జనరల్ సెక్రటరీ బింగి కర్ణాకర్, యాదగిరి గుట్ట మండల కురుమ సంఘం అధ్యక్షులు కవుడే మహేందర్,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,మండల కురుమ సంఘం సలహాదారులు మీస బాల మల్లయ్య,మండల నాయకులు, మాజీ సర్పంచ్ వంచ వీరా రెడ్డి, మదర్ డెయిరి డైరెక్టర్ గొల్లపల్లి రాం రెడ్డి,గాల్ రెడ్డి,సంఘం పెద్దలు, సంఘం జనరల్ సెక్రటరీ మీస కృష్ణ,సంఘం కోశాధికారి దొడ్డి రాములు, సంఘం కార్యకర్తలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

*తుర్కపల్లి, జనవరి 15 ప్రభాత వార్త*



కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ సేవలు మరువలేని అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో కుమార స్వామి 33వ వర్ధంతి సభను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి మంత్రి నర్సింలు, కుటుంబ సభ్యులు ఎరుకల లింగమ్మ, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఎరుకల స్వామి ,ఎరుకల వెంకటేష్ గౌడ్, నాయకులు కొక్కొండ లింగయ్య, ఎండి జహంగీర్, దార్ల దుర్గయ్య, _ _, జేరిపోతుల కరుణాకర్, చంద్రయ్య, దేవరుప్పల మల్లేశం, గొప్ప సిద్ధారెడ్డి ,మోహన్ రెడ్డి, బంగారు రెడ్డి, కొండల్ రెడ్డి, బోళ్ల మహేందర్రెడ్డి, శరత్ రెడ్డి, ధ్యాన బోయిన బొందయ్య, వెంకటేష్, కొండం బాలరాజు, భాస్కర్, నాగరాజు, పాల నరేష్, నర్సింలు ,వెంకటేశం, దొనకొండ రాజు, గిద్దె అఖిల్, పాల్గొన్నారు

# పుట్టగూడెం లో ఉచిత గాలిపటాలు అందజేసిన రాంజీ నాయక్.

*రాజాపేట, జనవరి 15 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సందర్భంగా పుట్టగూడెం తండాలో గ్రామస్తులు మిత్రులు పిల్లలతో కలిసి గాలిపట0 ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్ ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కుటుంబ సమేతంగా కలిసి అడుకొని జరుపుకునే పండుగ అన్నారు. గాలిపటాలను యువతకు అందజేశారు. పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సాతి చికెన్ సెంటర్ కేదారి

*రాజాపేట, జనవరి 15 ప్రభాతవార్త*

ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన కోటమర్తి గౌటే బాలయ్య కుటుంబానికి బుధవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి నరేష్ గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌటే నర్సింగరావు, గౌటే మల్లేష్, గౌటే వెంకటేష్, గౌటే లక్ష్మినారాయణ, చెరుకు నర్సింలు, గౌటే అచ్చులు, గౌటే సతీష్, గౌటే భాస్కర్, గోధులమల కుమార్, సట్టు నాని,చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్, చింటూ, భాను, జూపల్లి సాయి, కాకల్ల రాజు, నాని, కానుగంటి మధు, దిడ్డి అవినాష్, రాగిరి మణికంఠ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుల సోమవారం లో సంక్రాంతి క్రీడలు


*వలిగొండ జనవరి 15 ప్రభాతవార్త :*

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో ధూమ్ ధామ్ గా గ్రామస్థాయి క్రీడలను మల్లేశ్ అన్న యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 12 నుండి 15 వరకు మహిళలకు, చిన్నారులకు, యువకులకు ముగ్గుల పోటీ, కుర్చీలాట, క్రికెట్, వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగింది. బుధవారం క్రీడల్లో గెలుపొందిన టీమ్లు క్రికెట్ ప్రథమ బహుమతి పొందిన టీంకు 5116 రూపాయలు, ద్వితీయ బహుమతి గెలుపొందిన టీంకు 2116 రూపాయలు, వాలీబాల్ ప్రథమ బహుమతి టీంకు 2116 రూపాయలు, ద్వితీయ బహుమతి1116 రూపాయలు, ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పొందిన మీసాల స్రవంతికి 3116 రూపాయలు, ద్వితీయ బహుమతి పొందిన నందిని కి 1516 రూపాయలు, తృతీయ బహుమతి పొందిన చేకూరి సౌందర్యకు 1116 రూపాయలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు టిఫిన్ బాక్సులు, కుర్చీలాటలో పాల్గొన్న చిన్నారులకు టిఫిన్ బాక్సులు, క్రికెట్ టీం లో పాల్గొన్న ఆరుగురు సభ్యులకు శీల్డ్ లను అదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చేగురి మల్లేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేషన్న యువజన సంఘం టీం సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జి టి. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ కు సత్కారం

*రాజపేట, జనవరి 15 ప్రభాతవార్త*



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో బుధవారం కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వపి ాంచిన క్యాలెండర్ ఆవిష కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్యామ మల్లేశం పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మండల ఉపాధ్యక్షుడు ఎర్రగోకుల జస్వంత్ టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు పల్లె సంతోష్ రాజపేట గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిద వీరేశం మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య అంకతి సుదర్శన్ ఆకిరెడ్డి నరసయ్య గుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించాలి

, నడిగూడెం(సూర్యాపేట,

నేటి తరం పిల్లలు, యువత సెల్ ఫోన్ లకు అలవాటు పడి మన సంప్రదాయాలు, ఆటలు, సనాతన ధర్మాన్ని మరచిపోతున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి గాయత్రి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామాలలో సంక్రాంతి అనగానే గొబ్బెమ్మ లు, గంగిరెద్దులు, ఆటలు గుర్తుకు వస్తాయని అన్నారు. సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో సుందరమైన ప్రదేశంగా అభివృద్ధి చేసి, సూర్యాపేట లో ప్రజలు సాయంత్రం పూట కుటుంబంతో సంతోషంగా గడపడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని, ఎసి క్రూజ్ బోట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. వచ్చే సంవత్సరం దాదాపుగా వెయ్యి మంది మహిళలు పాల్గొనే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి నార్లకుంట నర్మద, రెండవ బహుమతి పోలా పద్మ,



మూడవ బహుమతి జూలూరి మమత, నాలుగవ బహుమతి ఉమ గెలుపొందారు. వారికి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో తయారు చేసిన నామం బ్రాండెడ్ చీరలు బహుమతి గా అందజేశారు. పోటీలలో పాల్గొన్న 225 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, శ్రీవిద్య కరుణాకర్, పటేల్ లావణ్య రమేష్ రెడ్డి, వెలుగు సంతోషి, ఫరూక్, నిమ్మల వెంకన్న, వల్లాసు దేవేందర్, ఉపేందర్, బైరబోయిన శ్రీనివాస్, నార్ల వాసు, నాగార్జున, చైతన్య క్లబ్, స్త్రీ శక్తి, ఆండాల్ గోష్ఠి సభ్యులు, కోట మైసమ్మ బజార్ మహిళలు , వార్డుకు చెందిన ఎస్ ఐ నాగమణి పాల్గొన్నారు.

## జాతర విజయవంతనికి కృషి చేయాలి

నడిగూడెం (సూర్యాపేట)

ఎద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నిద్రాహారాలు మాని నూతన కమిటీ పనిచేయాలని పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం కు నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కొప్పుల వేణారెడ్డి ని కలిసి శాల్వాతో సత్కరించి పూల బుక్కెను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.తెలంగాణలోనే రెండోవ అతిపెద్ద దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని,ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా అలోచించి పెద్ద గట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్,కమిటీ సభ్యులు కుర్ర సైదులు,వీరబోయిన సైదులు,సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య,పోలేబోయిన నరేష్ పిల్లే లను నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ ద్వారా సూర్యాపేట ప్రాంతంలో ప్రశాంతంగా ఈ జాతరను విజయవంతం చేయాలి తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరకు లింగమంతుల స్వామిని దర్శించుకోవడం కొరకు లక్షలాదిమంది భక్తులు వస్తారని వారికి అన్ని రకాల ఏర్పాట్లు ఈ కమిటీ చేయాలనే తపనతోటి దామోదర్ రెడ్డి ఈ కమిటీ నియమించారని అన్నారు. గత జాతరకు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్నీ పెద్దలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి నాయకత్వంలో ఈ కమిటీ ద్వారా కలిసి ఈ జాతర కు ఎక్కువ నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరుపున తెలిపారు. జాతర విజయవంతనికి కృషి చేయాలి(ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నిద్రాహారాలు మాని నూతన కమిటీ పనిచేయాలని పిసిసి సభ్యులు,పబ్లిక్



క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం కు నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కొప్పుల వేణారెడ్డి ని కలిసి శాల్వాతో సత్కరించి పూల బుక్కెను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.తెలంగాణలోనే రెండోవ అతిపెద్ద దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని,ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా అలోచించి పెద్ద గట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్,కమిటీ సభ్యులు కుర్ర సైదులు,వీరబోయిన సైదులు,సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య,పోలేబోయిన నరేష్ పిల్లే లను నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ ద్వారా సూర్యాపేట ప్రాంతంలో ప్రశాంతంగా ఈ జాతరను విజయవంతం చేయాలి తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరకు లింగమంతుల స్వామిని దర్శించుకోవడం కొరకు లక్షలాదిమంది భక్తులు వస్తారని వారికి అన్ని రకాల ఏర్పాట్లు ఈ కమిటీ చేయాలనే తపనతోటి దామోదర్ రెడ్డి ఈ కమిటీ నియమించారని అన్నారు. గత జాతరకు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్నీ పెద్దలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి నాయకత్వంలో ఈ కమిటీ ద్వారా కలిసి ఈ జాతర కు ఎక్కువ నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరుపున తెలిపారు.

## గోదావరి జలాలతో ఎస్సారెస్పీ కాలువ పారదు

తుంగతుర్తి.జనవరి. 16. ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల వలన తుంగతుర్తి ప్రాంతంలో ఎస్సారెస్పీ కాలువలో నీళ్ళు చివరిదాకా పారే పరిస్థితి కనుచూపుమేరలో కనిపించడం లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీన ఎస్సారెస్పీ కాలువలో నీళ్ళ వదిలితే చివరి ఆయకట్టువరకు నీరు చేరలేదని రైతాంగం పొలాలు పండించే పరిస్థితి లేదని అన్నారు కాలువలో నీరు రాదు పొలాలు పండవు అనే నిరాశ వాదం లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఈ సీజన్లో కాలువల్లో నీరు గలగల పారుతూ చెరువులన్నీ జలకళలతో మత్తడి పొంగుతూ ఉన్న దృశ్యాలను గుర్తుకు తెచ్చుకొని రైతాంగం నెత్తినూరు బాదుకుంటూ బాధలు దిగమింగే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. వర్షాకాలం సీజన్లో వరుణదేవుడు కరుణిస్తే చెరువులు నుండి పంటలు పండితే కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా కోటిన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని



పండించామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు యాసంగి పంటలకు ఎందుకు నీరు సరిగా ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఏ ఒక్క డిపిఎం కాలువలో కూడా చివరివరకు నీరందలేదని ఏ ఒక్క మైనర్ కు సబ్ మైనర్ కు కాలువలకు నీరు రాలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని బదనం చేయాలని మేడిగడ్డ కూలిందని సాకు చెప్పి గోదావరి నీరు ఆపకుండాఅన్నారు. సుందిళ్ల రిజర్వాయర్ల వద్ద లారీల కొద్ది అక్రమ ఇసుక బేరం సాగిస్తున్నారని అన్నారు. రైతాంగం పంటలు ఎండి బాధపడుతుంటే ప్రభుత్వం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ పాల్గొన్నారు

## రామారంలో అలరించిన సంక్రాంతి సంబరాలు


అడ్డగూడూరు, జనవరి 15 ప్రభాత వార్త:

మండలంలోని చౌళ్లరామారంలో ఆ గ్రామ యువకుడు కమ్మంపాటి కుమార్ సౌజన్యంతో ఎస్ఎస్సి 2014 15 బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు గ్రామ ప్రజలందరినీ అలరించాయి. గ్రామపంచాయతీ వద్ద ముగ్గులతో పండుగకు ఆహ్వానం పలికారు. పండగ సందర్భంగా కబడ్డీ, క్రికెట్ వాలీబాల్ అలాగే పాఠశాల ఆవరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పోటీల్లో



విజేతలకు బహుమతులు అందజేశారు.

# సూర్యాపేట వార్త



## రైతుల మోటార్, సర్వీస్ వైర్లను ధ్వంసం చేసిన దుండగులు

.నూతనకల్.. జనవరి 16 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామములో మంగళ రాత్రి గుర్తు తెలియని దుండగులు రైతుల వ్యవసాయ క్షేత్రంలోని బోరు మోటార్ సర్వీస్ వైరులను ధ్వంసం చేయడంతో పాటు కొంతమంది రైతుల వ్యవసాయ క్షేత్రం నుండి సర్వీస్ వైర్లను ఎత్తుకెళ్లారు. ఎర్ర పహాడ్ హైవే పక్కన గల జామ తోటను ధ్వంసం చేశారు గ్రామంలోని పాలేరు వాగులో గల ఒక మూటను ఎత్తుకెళ్లినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. బుధవారం ఉదయం రైతులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూసేసరికి మోటార్ సర్వీస్ వైర్లు కనిపించకపోవడంతో వెతుక్కుంటూ వెళ్లేసరికి దాదాపుగా 12 మంది రైతుల సర్వీసు వైర్లను ఎత్తుకెళ్లినట్లు వారు గుర్తించారు.సర్వీస్ వైర్లు ధ్వంసం అయిన రైతులు అవిలేని నాగిరెడ్డి,కంచనపల్లి వెంకన్న, దంతాల ఇద్దప్ప,దంతాల రామస్వామి,అనంతుల విజయ్, కోడి అబ్బయ్య,వరికుప్పల వెంకన్న,వరికుప్పల సురేష్, రావుల వెంకటమల్లు లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తమకు న్యాయం చేయాలని రైతులు పోలీసులను కోరినట్లు వారు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్ రావు

తుంగతుర్తి. జనవరి 16. ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల కోశాధికారి బోనగిరి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్ రావు మృతుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంచర్లనరసింహారెడ్డి. గుండ గాని అంజయ్య. నాగరాజు. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు..

నూతనకల్.. జనవరి 15 ప్రభాత వార్త.



.బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తూ ప్రజల వైపు మాట్లాడిన నాయకులందరినీ అరెస్టు చేయడం సరికాదని, ఇకనైనా పద్ధతిని మార్చుకోవాలని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో మొగుళ్ళ వెంకన్న,దేవి రెడ్డి మల్లారెడ్డి, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్,వీరమల్ల యాదగిరి,సురేందర్,నరేష్, రాంబాబు,సంతోష్,మోహన్, కోటేష్ తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టులు పూర్తి చేస్తారని ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉన్నది

## .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు



. చౌటుప్పల్, జనవరి 15 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వం ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. బుధవారం చౌటుప్పల్ లోని ఓ హోటల్ వద్ద ఆగి టీ తాగారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల పట్ల అనుకూలంగా ఉందని, అసెంబ్లీ సమావేశాలలో ఈ నల్లగొండ జిల్లా లోని ప్రాజెక్టులకు 1800 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనని ఈ ప్రభుత్వము ప్రాజెక్టులను పూర్తి చేస్తారని నమ్మకం ఉందని ఆయన మాట్లాడారు. ఎదుల నుండి నక్కల గండి ప్రాజెక్టు ద్వారా కాలువలు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతం ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతాలకు ఉపశమనం కలుగుతుందని, దేవరకొండ మునుగోడు ప్రాంతాలు సస్యశ్యామలమవు తాయని ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్తో పొత్తు ఉంటద అని జర్నలిస్టు అడగగా కాంగ్రెస్ నాయకుల పై ఆధారపడి ఉంటదని ఆయన బదులిచ్చారు. సిపిఐ పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కు గ్రామములో సిపిఐ శాఖను ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, ఎస్ఏ.రెహమాన్, రొండి నరసింహ, తదితరులు ఉన్నారు

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జనవరి 15 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ ంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం పకడ్బందీగా విచారణ చేపట్టాలి

-భూ నిర్వాసితుల ఉద్యోగ దరఖాస్తులు నేటితో గడువు ముగింపు

-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్




మిర్యాలగూడ, జనవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాస్కీమ్ల అమలుకు ఈనెల 16 నుండి 25 వరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పకడ్బందీగా విచారణ చేపట్టాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లసమావేశంలో అయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీ కుటుంబాలకు రెండు విడతలుగా ఏడాదికి రూ.12వేలు అందించనుందన్నారు.ఈ పథకంతో పాటు ఇతర స్కీమ్లకు ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ విచారణ 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణతోపాటు సేకరించిన వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. ఈ ప్రక్రియను 25వ తేది వరకు పూర్తి చేస్తారన్నారు. అదే రోజు జిల్లా మంత్రితోలబ్దిదారుల జాబితా ఆమోదం పొందిన అనంతరం 26 నుండి అయా స్కీమ్ల మంజూరు పత్రాలను ఇస్తారన్నారు. అర్హులకు మాత్రమే స్కీమ్లను వర్తింపు చేయాలని చెప్పారు. అదే విధంగా యాదాద్రి థర్మల్ పవర్ప్లాంట్లో ఇండ్లను కోల్పోయిన వారిలో 116 మంది ఉద్యోగాలకు అర్హులుగా గుర్తించి టిఎస్జెన్కోకో బోర్డుకు నివేదిక పంపినట్లు చెప్పారు. అదే విధంగా భూములను కోల్పోయిన వారిలో 525 కుటుంబాల్లో400 కుటుంబాలు దరఖాస్తులు చేసుకోగా వారిలో 220మంది అర్హత పొందారని తెలిపారు. భూములు కోల్పోయిన వారిలో కొంతమంది దరఖాస్తులు చేసుకునేందుకు నేటికి స్పందించలేదని ఈ ప్రక్రియ ఈనెల 16తో ముగుస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరిబాబులున్నారు.

# గామాల్లో నేటి నుండి రైతు భరోసా పరిశీలన

చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 15 :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో నేటి నుండి రైతు భరోసా సర్వేను రెవిన్యూ శాఖ, వ్యవసాయశాఖ ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి శశాంక్ బుధవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు..ఈ సర్వేలో వ్యవసాయసాగుకు అనుకూల భూములను, వ్యవసాయ సాగుకు అనుకూలంగా లేని భూముల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు..16 వ తేదీన చింతలపాలెం, దొండపాడు, చింత్రియాల రెవిన్యూ గ్రామాల్లో, 17 వ తేదీన తమ్మారం, గుడిమల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో, 18 వ తేదీన వెల్లటూరు, వజినేపల్లి రెవిన్యూ గ్రామాల్లో, 19 వ తేదీన అడ్లూరు, నెమలిపురి రెవెన్యూ గ్రామాల్లో, 20 వ తేదీన రేబల్లె, దొండపాడు, చింత్రియాల రెవిన్యూ గ్రామాల్లో షెడ్యూలు ప్రకారం రైతు భరోసా సర్వే ఇరు శాఖల సిబ్బంది ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు..

# ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

రాజాపేట, జనవరి 15 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ వేడుకలు మంగళవారం రాజాపేట మండలంలో సాంప్రదాయంగా ఘనంగా జరుపుతున్నారు. అన్ని గ్రామాలలో ఉదయం నుండే పండుగ సంబరాలు నెలకొన్నాయి. తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ముంగిళ్లలో రంగురంగుల పెద్దపెద్ద ముగ్గులు వేసి సాంప్రదాయబద్ధంగా పాలు పొంగించారు .ఇళ్లలో, దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. గాలిపటాలు ఎగురవేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం

త్రిపురారం.ప్రభాతవార్త:



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం వేదశ్రీ పని కుమారా చార్యుల పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా,కన్నుల పండుగ గా ఆధ్యాంతం శాస్త్రో క్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి పరిసర గ్రామాల ప్రజలతోపాటు, గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ్ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తిపార్వశంతో కళ్యాణ వేడుక మహోత్సవాన్ని శోభాయమానంగా కార్యక్రమ తంతు ముగించారు. అనంతరం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

వాలీబాల్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం

చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 15 ప్రభాతవార్త



సంస్థాన్ నారాయణపురం క్రీడా పోటీల ద్వారా స్నేహభావంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ ఎన్ వి ఎల్ సీజన్ 2 మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ లీగ్ టోర్నమెంట్ విజేతలకు స్పాన్సర్ శివరాత్రి విద్యాసాగర్ తో కలిసి ఆయన బహుమతులను ప్రధానం చేశారు. చిన్న కొండూరు జట్టుకు మొదటి బహుమతి, చండూరు జట్టుకు ద్వితీయ బహుమతి, నారాయణపురం జట్టుకు తృతీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహ, చౌటుప్పల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, నారాయణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం,నాయకులు జక్కర్తి పాపయ్య, పాండురంగ నాయక్, కొండ శ్రీను, గంగాదేవి సత్తయ్య సిద్దగోని శీను, జినకల కిరణ్, రాజు, చంద్రశేఖర్, గిరిబాబు పాల్గొన్నారు.

# కాల్వపల్లి లో సిలిండర్ లీకై గుడిసె దగ్ధం

.రూ. 8 లక్షల ఆస్తి నష్టం. బాధిత కుటుంబాన్ని

పరామర్శించి సాయం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.

రాజాపేట, జనవరి 15 ప్రభాతవార్త



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నవీన్ కు సంబంధించిన పూరిగుడిసె బుధవారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకై గుడిసె దగ్ధమైంది. సమీప నివాసితులు నీటితో మంటల ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గుడిసె పైభాగం ఇంట్లోని నిత్యావసర వస్తువులు బట్టలు నగదు పూర్తిగా బూడిదైపోయింది. గోడలు అక్కరకు రాకుండా పోయాయి. పరిస్థితిని గమనించిన రాజాపేట మండల కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమాచారం అందించారు. ఆర్థిక సాయం చేయాలని ఆడుకోవాలని ఇంజ నరేష్ కోరగా గ్రామస్తులు పలువురు స్పందించి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాలిపోయిన గుడిసెను పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం చేశారు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. .

## ట్యాంక్ బండ్ పై పతంగుల పండుగ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో యమ సంతోష్ ఆధ్వర్యంలో సద్దలు చెరువు ట్యాంక్ బండ్ వద్ద పతంగుల పండుగ నిర్వహించారు.కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రెటరీ బిక్కుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు సంక్రాంతి అనేది తెలుగువారి పండగని అందులో భాగంగానే పతంగులను ఎగరవేసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బతి వేణుమాధవ్, ప్రవీణ్, కలకోట్ల లక్ష్మయ్య, విద్యాసాగర్, గుమ్మడి వెల్లి శ్యాంసుందర్, గుండా శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి, జనవరి 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి చదువుకున్న 200304 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు.రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకే చోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను తాము మర్చిపోయిన, తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానించడం తమకు ఎంతో గర్వంగా ఉందనిఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సైనిక దినోత్సవం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



జాతీయ సైనిక దినోత్సవంను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో బుధవారం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి గారి ఆధ్వర్యంలో ముగ్గురు మాజీ సైనికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయక దేశ సరిహద్దుల్లో విదేశీ శక్తుల నుండి మనను కాపాడుతున్న సైనికుల రుణం తీర్చుకోలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఐఅసిసింగిరి కొండ రవీందర్ డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ ట్రెజరర్ శబరినాథ్ , గో సేవా డిస్ట్రిక్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, ఐపీసీ రాచకొండ శ్రీనివాస్ మిర్యాల వెంకటేశ్వర్లు గుడుగుంట్ల విద్యాసాగర్ తల్లాడ శ్రీనివాస్ దేవరశెట్టి సత్యనారాయణ ఎన్నారై అధ్యక్షుడు ఉప్పల రవి , దాచేపల్లి సత్యనారాయణ, బురిలే రామ్మూర్తి ,అనంతుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి సన్నిధిన ఘనంగా సంక్రాంతి, కనుమ సంబరాలు

మేళ్లచెరువు జనవరి 15 ప్రభాతవార్త



స్థానిక మై హోం ప్రాంగణంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి సన్నిధిన బుధవారం సంక్రాంతి, కనుమ సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. భోగి మంటలు, ఎద్దులబండి, ఉయ్యాల, ఊరేగింపులు, రంగు రంగుల ముగ్గులు, హరిదాసు సందడి, గోమాత పూజలు, కనుమ అర్చనలు, అన్నప్రసాద వితరణ, పల్లకీ సేవలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కావవరపు బాబూరావు,యూనిట్ హెడ్ శ్రీనివాసరావు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు చర్చిలో ఘనంగా వంద సంవత్సరాల ఉత్సవం

మేళ్లచెరువు జనవరి 15 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో చర్చి నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం 100 సంవత్సరాల,శతవసంతాల ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత క్రైస్తవులంతా కొవ్వొత్తులను వెలిగించి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అనేక పూజ కార్య క్రమాలు, సాం స్కృతిక కార్యక్రవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో విచారణ గురువులు తుమ్మ ఇన్నారెడ్డి,అంబటి అల్లరెడ్డి,శక్తి అరుణ్,అల్లం బాలిరెడ్డి,వేముల సాగర్,గంగి బాల స్వామి,రాజారెడ్డితోపాటు చర్చి కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో నూతన అడ్మిషన్లకు ఆహ్వానం.

తిరుమలగిరి జనవరి 15 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆ జీవోనంతారం మోడల్ స్కూల్లో 2025 2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ తెలిపారు.జనవరి 6వ తేది నుంచి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికీ ఏప్రిల్ 13వ తేదిన పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఆయన చెప్పారు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## బ్రహ్మ కుమారీస్ ఆశ్రమంలో కనుమ పండుగ సంబరాలు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 15, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ పట్టణంలోని బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో బుధవారం సంక్రాంతి కనుమ పండుగ ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళ పేరంటాళ్ల ఒకరికొకరు వాయినాలు సమర్పించుకొని ఆశీర్వాదాలు ఇచ్చుకొని అందరూ సుఖ సంతోషాలతో జీవించేలా చూడాలని భగవంతున్ని ప్రార్థించారు.సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్ర మంలో బ్రహ్మకు మారీస్ నిర్వాహకులు శైలజ అక్కయ్య, రాధిక, శ్రీదేవి, జయ, జి జ్యోతి, మంజుల, డి సత్యవతి, లక్ష్మీ, పద్మ, రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్ నగర్ రూరల్, జనవరి15 , ప్రభాతవార్త

: మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్స వాలు మంగళవారం తో ముగిశాయి. ఆలయంలో నెల రోజుల పాటు వైభవోపేతంగా ధనుర్మాస వేడుకలను నిర్వహించారు. ప్రాత: కాలమున సుప్రభాత సేవ, ఆరాధన, స్వామి ,అమ్మవార్ల కు బంగారు పుష్పాలంకరణ తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు . అనంతరం స్వామి అమ్మవార్లకు బూరుగడ్డ మాచవరం గ్రామంలో ఊరేగింపు (గ్రామసేవ) నిర్వహించారు. తదనంతరం కొఠారి లో ప్రవేశం , ఆరగింపు , మంగళాశాసనం విన్నవించారు. అనంతరం భక్తులకు గోత్రనామలతో విశేషపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, మధుసూదనాచార్యులు , శ్రీనివాసాచార్యులు , యరగాని నరసింహారావు , నాగయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ముదుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, ఉషారాణి, పద్మ, నాగమణి , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 15, ప్రభాతవార్త:

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవా లయం లో బుధవారం పవళింపు సేవతో ధనుర్మాస ఉత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో భాగంగా ప్రాతః కాలంలో గోదాదేవి రంగనాథ స్వామి వివాహానంతరం పట్టణ పురవీధుల్లో పల్లకిలో వేంచేసి ఊరేగారు. సాయంత్రం అద్దాల మండపాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవారికి వేదోక్తంగా పూజలను అర్చకులు నిర్వహించారు. అన్నమయ్య భజన మండలి కళాకారులు పాడిన భజన కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రామ నామం,రామనామం వినరా ఓ నరుడా కీర్తనతో దేవాలయం మార్మోగింది. లాలి పాటలతో జోల పాటలు పాటలతో కార్య క్రమం అత్యంత రసరమ్యంగా సాగింది. కార్యక్రమంలో చివరిగా మహిళలు పాడిన గంధము పూయరుగా పాట భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్ర మంలో దేవాలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు రాఘవా చార్యులు, మురళీకృష్ణమా చార్య లు, నరసింహాచార్య లు, భాస్కరా చార్యులు, భక్తులు కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, కే వీ ఎన్ మూర్తి,అశోక్, బెల్లంకొండ సైదులు గౌడ్, నందవ య్య, కాంతయ్య, వెన్న పద్మ, వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, మొదలగు వారు పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాలకు సహకరించిన దాతలకు, భక్తులకు ఈ సందర్భంగా ఈవో కొండారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## సంక్రాంతి పండుగ సంస్కృతిని ప్రతిబింబించేలా ముగ్గుల పోటీ

హుజూర్ నగర్ టౌన్, జనవరి 15, ప్రభాతవార్త :

సంక్రాం తి పండుగ సంస్కృతికి ప్రతిబింబించేలా ముగ్గుల పోటీ నిర్వహించడం అభినంద నీయమని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఎస్సై జి ముత్తయ్య లు అన్నారు. బుధవారం సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణము రెండో వార్డు పరిధిలో మల్లన్న నగర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, రెండో వార్డ్ ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రైతులు పంటలు చేతికొచ్చే సమయంలో ఘనంగా నిర్వహించుకుంటారని ఇలాంటి పండుగలు అందరి మధ్య ఐక్యతను పెంచుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో విజేతలైన పదిమందికి దివంగత కోడి మల్లయ్య పేరుమీదుగా పట్టు చీరలు అందజేయడం జరిగింది అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సో లేషన్ బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య గారు, వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంబయ్య కొత్తూరి కాంతి కుమార్, గొల్ల గోపు గురుమూర్తి, పిల్లి రవి, కంప గోపి, జక్కుల జయరాం కోడి మణికంఠ,విజయ్ కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు, ఇతర వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు



## ఘనంగా స్వామివారి కళ్యాణం



**మోతె,జనవరి15,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఆలయ అర్చకులు నరసింహాచార్యుల ఆధ్వర్యంలో విశ్వసేనక పూజ,యజ్ఞోపవీత ధారణ,జీలకర్ర బెల్లం,మాంగల్య ధారణ,త లంబ్రాలు ,వానరమాహిరణం ,తీర్థప్రసాద గోష్టి జరిగింది .కళ్యాణాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.కళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించు ^కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,డాక్టర్ యాట బింధు,ఉపేందర్‌రెడ్డి, వీరారెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,రామకృష్ణారెడ్డి,నర్సి రెడ్డి,వెంకన్న,సైదులు,అండాల్ గోష్టి ప్రమీల, మాంచాల శ్రీలక్ష్మి,స్వప్న,గోవర్ధనమ్మ,అరుణ,లలిత,ఇందిరా ,కమలమ్మ,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## యాదగిరీషుని సన్నిధిలో వైభవంగా ముగిసిన అధ్యయనోత్సవాలు

### -నిజరూపాలంకరణలో శ్రీస్వామి వారి దర్శనం

### -పండుగ వేళ యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తజనం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
శ్రీస్వయంభూ పంచనారసింహ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీయాదగిరి



లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శ్రీస్వామి వారి అధ్యయ నోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ తరుణంలో బుధవారం ఉదయం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీలక్ష్మీన రసిం హా స్వామి వారిని నిజరూ పాలంకారం గావించి ఆళ్వారాదుల ముందు ప్రబంధ పారాయ ^ణములు పారాయణ ^కులచే గావించబడుతుండగా భక్తుల దర్శనార్థం ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుక అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారి ఆలయంలో ఉత్సవమూర్తులకు తిరుమంజనం, నవ కలశ స్నపన మహోత్సవం ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇరామానుజసుత్తందాది ఉపదేశరత్తినాలై అనుబంధానం గావించబడి అధ్యయనోత్సవాలను పరిసమాప్తి చేశారు. అధ్యయనోత్సవాలకు విచ్చేసిన దివ్యప్రబంధ పారాయణీకులను ఆలయ అధికారులు సన్మానించారు. ఈ వేడుకలలో భాస్కరాయణి నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా వేదపండితులు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అలంకార విశిష్టతను వివరించారు. భగవానుడు దుష్టశిక్షణ, శిష్ట రక్షణార్థం తన నిజభక్తుడైన ప్రహ్లాదుని వాక్యము నిజము చేయుటకు నరసింహా అవతారం దాల్చెనని, ఈ అవతారం నందు శ్రీస్వామి వారు రౌద్రం, వాత్సల్యము రెండింటిని



ఏకీకృతము చేసి అవతరించుట ఎంతో విశేషమైందని, పురాణములు, ఇతిహాసములు, వేదములు సమస్త ఘోరతప ఆచరించగా శ్రీస్వామి వారి ప్రసన్నుడై ఈ క్షేత్రములో పంచరూపములతో ఆవిర్భవించి భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తూ భక్తులకు కొంగుబంగారమై నిలుచుట ఎంతో విశేషమైయున్నది వెల్లడించారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ఆలేరు జనవరి 15 ప్రభాతవార్త**



ఆలేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను రైతు భరోసా రికార్డులను పరిశీలించారు. తప్పులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్,తహసీల్దార్ అంజి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, ఆర్ ఐ పూర్ణ చందర్,డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఎం ఏ ఓ శ్రీనివాస్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్రాజశేఖర్,భవాని తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం

**మిర్యాలగూడ, జనవరి 15 ప్రభాతవార్త**



తెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి, మహిళల్లో దాగి ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడుతాయని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొనిధనావత్ రంగానాయక్ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని మైసకుంట తండాలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు ఎస్ఐ లోకేష్, డాక్టర్లు విజేందర్, ఝాన్సీలు బహుమతులుఅందజేశారు. . యువజన నాయకులు బాబునాయక్, మౌళి, నవీన్, నాగేందర్, ప్రవీణ్, వాసు, జాను, సంతోష్, సంపత్, నారాయణప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు వెచ్చించిన కొరవడిన పర్యవేక్షణ

### -నిరూపయోగంగా మారిన సేగ్రిగేషన్ షెడ్లు

### -గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

### -దృష్టి సారించని అధికార యంత్రాంగం

### -మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న డంపింగ్‌యార్డులు

**భువనగిరి, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యంగా పల్లె సీమలను తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన సేగ్రిగేషన్ షెడ్లు అధికారుల అలసత్వంతో నిరుపయోగంగా మారుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా .. వాటి పరిధిలో లక్షల రూపాయలను వెచ్చించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు డంపింగ్ యార్డ్‌లను నిర్మించి కాంపోస్టు ఎరువులను తయారు చేయాలనే మహోన్నత లక్ష్యంతో సేగ్రిగేషన్‌ల నిర్మాణాలకు అంకురార్పణ చేసిన క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వంతో బూడిదలో పోసిన పన్నీరు అన్న చందంగా కనిపిస్తుంది. లక్షలు వెచ్చించి సేగ్రిగేషన్ నిర్మాణం చేపట్టిన యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక మండలాల పరిధిలోని గ్రామాల్లో తడిచెత్త, పొడి చెత్త వేరుచేయకపోవడమే కాకుండా సేంద్రియ ఎరువులను తయారు చేసి ప్రభుత్వ ఖజానాకు రాబడి వచ్చిన దాఖలాలు మచ్చుకైన కనిపించని సంఘటనలు అనేకం ఉన్నాయి. గత ప్రభుత్వంలో సేగ్రిగేషన్ నిర్మాణాలకు లక్షలు వెచ్చించినా అధికారుల అలసత్వంతో లక్ష్యం నెరవేరకుండా నిర్మించిన షెడ్లు నిరూపయోగంగా అనేక గ్రామాల్లో దర్శనమివ్వడమే కాకుండా మందుబాబులకు అడ్డాలుగా మారిన సంఘటనలు సైతం లేకపోలేదు. వాస్తవంగా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని వీధులన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామపంచాయతీలకు లక్షల రూపాయలను వెచ్చించి మంజూరు చేసిన ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరించి డంపింగ్‌యార్డులో పోగు చేసి తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు సేంద్రియ ఎరువులను తయారు చేయాలని బృహత్కర లక్ష్యంతో శ్రీకారం చుట్టిన నేడు అనేక మండలాల్లో అధికారుల అలసత్వంతో చెత్త సేకరణ చేపట్టే కార్యక్రమం చేపట్టిన తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కోట్లు వెచ్చిస్తున్నా అధికారుల





పర్యవేక్షణ కొరవడడంతో నిర్దేశించిన లక్ష్యం నెరవేరకుండా ప్రభుత్వ ఆశయం గాడి తప్పుతుండడంతో లక్షల రూపాయలతో నిర్మించిన సేగ్రిగేషన్ నిర్మాణాలు నిరూపయోగంగా మారడంతో పాటు తవ్విన డంపింగ్ యార్డులు సైతం బొందలుగానే మారుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 416, నల్గొండ జిల్లాలో 811, సూర్యాపేట జిల్లాలో 472 సేగ్రిగేషన్ షెడ్లు నిర్మించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా ... నిర్దేశించిన లక్ష్యాలను నెరవేరకపోవడమే కాకుండా ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో రాబడి రాలేకపోతుండడంతో లక్షల రూపాయలతో నిర్మించిన సేగ్రిగేషన్‌ల నిర్మాణాలు నిరూపయోగంగానే మారుతున్నాయి తప్ప ప్రజలకు సార్ధకత లభించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వలిగొండ మండలంలో డంపింగ్‌యార్డులు పూర్తిస్థాయిలో వినియోగంలో లేవు అన్నట్లు తెలుస్తుంది. ఇదే పరిస్థితి జిల్లాలోని గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట, ఆలేరు, భువనగిరి, రామన్నపేట, పోచంపల్లి మండలాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల రూపాయలతో నిర్మించిన డంపింగ్‌యార్డులను నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వినియోగంలోకి వచ్చేలా క్షేత్రస్థాయిలోని అదికారులకు స్పష్టమైన ఆదేశాలు ఏ మేరకు జారీ చేస్తారో వేచిచూడాల్సిందే.